Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# 100 ఎకరాల్లో కొత్త హైకోర్టు



- రాజేంద్రనగర్ సమీపంలో భూ కేటాయింపు
- జనవరిలో నిర్మాణానికి శంకుస్థాపన..
- ఏర్పాట్లకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- పాత భవనాన్ని ఆధునికీకరిస్తామని హామీ..
- సిటీ లేదా ఇతర కోర్టులకు ఇచ్చే చాన్స్

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్:** తెలంగాణ హైకోర్టు నూతన భవన నిర్మాణానికి జనవరిలో శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. రాజేంద్రనగర్ పరిధిలోని ప్రేమావతిపేట సర్వే నంబరు 41, 42, 43, 44లలో 100 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో నూతన హైకోర్టు భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, ప్రభుత్వ ముఖ్య అధికారులతో హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీలో గురువారం సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత హైకోర్టు భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవనాన్ని నిర్మించాల్సిన ఆవశ్యకతను చీఫ్ జస్టిస్, న్యాయవాదులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. హైకోర్టు భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కోరారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అదే విధంగా కొత్త జిల్లాల్లో కోర్టు కాంప్లెక్స్‌ల నిర్మాణానికి చొరవ చూపాలని చీఫ్ జస్టిస్, న్యాయవాదులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడున్న హైకోర్టు

మిగతా 3లో

# లీకేజీలపై విచారణ

## సిటింగ్ జడ్జితో జరిపించాలంటూ హైకోర్టులో అఫిడవిట్ వేస్తాం



- కొత్త టీఎస్‌పీఎస్సీతో ఉద్యోగ నియామకాలు
- కొత్త కాన్వాయ్ కొనను.. సొంత కారే వాడుతున్నా
- నిజాయితీపరులైన అధికారులకే కీలక పోస్టింగ్‌లు
- మంత్రులతో చర్చించి అన్ని శాఖలపై శ్వేతపత్రాలు
- ఎంసీఆర్‌హెచ్ఆర్డీసీలో అతిథి భవనం
- ఒక్క ప్రజాభవన్ ఆవరణలోనే అనేక భవనాలు
- డిప్యూటీ సీఎం నివాసం, ప్రజావాణితోపాటు
- సీఎం క్యాంప్ ఆఫీసు, గెస్ట్‌హౌస్‌కు ఉపయోగిస్తాం
- స్కిల్ డెవలప్‌మెంట్ కోసమూ ఒక భవనం
- పార్లమెంటు తరహాలో అసెంబ్లీలో సెంట్రల్ హాలు
- మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుకునేలా ఏర్పాట్లు
- రాయదుర్గం మెట్రో ప్లాన్ అనుకూలమైనది కాదు
- అధిష్ఠానంతో మాట్లాడాక మంత్రివర్గ విస్తరణ
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్‌రెడ్డి

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీల వ్యవహారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దీనిపై హైకోర్టు సిటింగ్ జడ్జితో విచారణ జరపాలన్నది తమ ప్రభుత్వ వైఖరి అన్నారు. ఈ మేరకు హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తామన్నారు. ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ అవకతవకలు, ఉద్యోగ నియామకాల పరీక్ష పేపర్ల లీకేజీపై హైకోర్టులో కేసు నడుస్తోంది. గత ప్రభుత్వం ఈ కేసు విచారణ సందర్భంగా వాదిస్తూ దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని, పలువురిని అరెస్టు కూడా చేశామని పేర్కొంది. ఆ కేసు ఇంకా విచారణలోనే ఉంది. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పాటు కావడంతో దీనిపై మళ్లీ ప్రభుత్వ వైఖరిని చెప్పేందుకు అవకాశం ఉంది. ఇలా అఫిడవిట్ వేసే సందర్భంగా...హైకోర్టు సిటింగ్ న్యాయమూర్తితో విచారణ కోరాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. గురువారం ఆయన శాసనసభలోని తన చాంబర్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ విషయంలో ఇప్పుడున్న కమిటీతో నియామకాల ప్రక్రియనుముందుకు తీసుకెళ్తే ఉద్యోగార్థులకు నమ్మకం ఉండదని, అందుకే కమిషన్ చైర్మన్, సభ్యులతో సహా కొత్త

మిగతా 4లో

## కరాచీ బేకరీ గోడౌన్‌లో
# అగ్ని ప్రమాదం

- 15 మంది కార్మికులకు తీవ్ర గాయాలు
- వారిలో ఐదుగురి పరిస్థితి విషమం
- గగన్ పహాడ్ పారిశ్రామికవాడలో ఘటన
- సీఎం దిగ్భ్రాంతి.. మెరుగైన చికిత్సకు ఆదేశం




**యదార్థవాది, శంషాబాద్, 14 డిసెంబర్:** అది హైదరాబాద్‌లోని ప్రముఖ బేకరీకి చెందిన గోదాం. అక్కడి కిచెన్‌లో తయారైన తినుబండారాలు నగరంలోని ఆ బేకరీకి చెందిన అన్ని బ్రాంచ్‌లకు సరఫరా అవుతాయి. గురువారం ఆ కిచెన్‌లో ఉన్నట్టుండి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అక్కడ పనిచేస్తున్న కార్మికులు అప్రమత్తమయ్యేలోపే అగ్నికీలలు అందరినీ చుట్టుముట్టాయి. దీంతో 15 మందికి తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. అందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని గగన్ పహాడ్ పారిశ్రామిక వాడలో గల కరాచీ బేకరీ గోడౌన్‌లో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. బాధితులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. గగన్‌పహాడ్

మిగతా 3లో

# ఎయిర్‌పోర్ట్ మెట్రో రూట్ మార్పు



- శంషాబాద్ వరకు న్యూ అలైన్‌మెంట్
- ఫలక్‌నుమా లేదా ఎల్బీనగర్ మీదుగా మార్గం
- టీఎస్‌పీఎస్సీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ
- ప్రజాభవన్‌లోనే సీఎం క్యాంపు కార్యాలయం
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** రాయదుర్గం మీదుగా శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం వరకు నిర్మించతలపెట్టిన మెట్రోలైన్ ప్రాజెక్టు అలైన్‌మెంట్‌ను మార్చుతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మిగతా 3లో

# ఆ'రోగ'శ్రీ!



- అసలు 'చికిత్స' మాని ప్యాకేజీ పూతలు
- రూ.25 లక్షల పరిమితి అంటూ డ్రామా
- ప్యాకేజీ మొత్తం చాలక ఆస్పత్రుల గగ్గోలు
- ఆరోగ్యశ్రీ అంటేనే ఆస్పత్రుల్లో నో ఎంట్రీ
- ఐసీయూ దాకా చేరని 'శస్త్ర చికిత్సలు'
- చికిత్స ఖర్చులో సగం రోగుల నుంచే వసూలు
- డబ్బులు కడితేనే ఆపరేషన్ అని షరతులు
- అన్నీ తెలిసినా కళ్లు మూసుకుంటున్న సర్కారు
- ఆరోగ్యం అందాలంటే...

**యదార్థవాది, అమరావతి, 14 డిసెంబర్:** ఆరోగ్యశ్రీపై సర్కారు వారి మాటలు కోటలు దాటుతున్నాయి. చికిత్సలు మాత్రం 'ఐసీయూ'దాకా కూడా చేరడంలేదు. పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేసిన ఆరోగ్యశ్రీ పథకానికి

మిగతా 2లో

# కిడ్నీ వ్యాధులపై అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం

వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టు, కిడ్నీ ఆసుపత్రిని ప్రారంభించిన సీఎం జగన్



**యదార్థవాది, శ్రీకాకుళం, 14 డిసెంబర్ :** ఇచ్చిన మాట ప్రకారమే కిడ్నీ రీసెర్చ్ సెంటర్లను ప్రారంభించామని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పలాసలో ఆయన వైయస్సార్ సుజలధార ప్రాజెక్టు, పలాసలో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించారు. సీఎం మాట్లాడుతూ పాదయాత్రలో ఉద్దానం ప్రజల కష్టాన్ని తెలుసుకున్నా. ఇప్పటికే ఆ రోజులు గుర్తున్నాయి. 2018 లో ఉద్దానం ప్రజలకు మాటిచ్చా. 200 పడకల ఆసుపత్రిని కట్టిస్తానని చెప్పాను.. ఇప్పుడు పూర్తి చేశానని అన్నారు. ఉద్దానంలో అల్లకల్లోలమైన ప్రజా జీవితాన్ని నేను చూశాను. ఫిబ్రవరిలో ఇక్కడ కిడ్నీ మార్పిడి చికిత్స కూడా మొదలుపెడతాం. ఇదే రీసెర్చ్ సెంటర్లో కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ జరిపితీరుతాం. కిడ్నీ

మిగతా 6లో

# నన్ను దెబ్బ కొట్టాలని కుప్పం ప్రజలను ఇబ్బందులు పెట్టారు

అంతిమంగా ధర్మమే గెలుస్తుంది...
కార్యకర్తల త్యాగాలు మరిచిపోను: చంద్రబాబు నాయుడు



**యదార్థవాది, అమరావతి, 14 డిసెంబర్ :** కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా అశాంతి, హింస, రాజకీయ వేధింపులు తలెత్తాయని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా

మిగతా 7లో

# గ్రామీణాభివృద్ధి మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క పదవీ బాధ్యతలు



**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా శ్రీమతి అనసూయ సీతక్క నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల

మిగతా 6లో

# పదవీ బాధ్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** రాష్ట్ర సమాచార, రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య భాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, వేముల వీరేశం, ఆదినారాయణ, బాలు నాయక్, ఆది శ్రీనివాస్, యశస్వినీ రెడ్డి తోపాటు పలువురు సీనియర్ నాయకులు రేణుకా చౌదరి, రామసహాయం సురేందర్ రెడ్డి, రెవిన్యూ శాఖ

మిగతా 7లో

తప్పుగా ప్రజెంట్ చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం అసెంబ్లీలో



ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు బొటాబొటీ మెజార్టీఉందని.. కాంగ్రెస్‌లో గ్రూప్స్ కామన్ అని అన్నట్లు తెలిపారు. ఆర్థిక పరిస్థితి కూడా వాళ్ళ హామీలకు సహకరించదన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. బలమైన ప్రతిపక్షం ఉందన్నారు. "మీరు బాగా పని చేయాల్సి ఉందని నేను చెప్పాను. మేము అన్న దాన్ని వక్రీకరించి కాంగ్రెస్ వాళ్ళే ఎక్కువ ప్రచారం చేసుకుంటున్నారు. వాళ్ళ మీద వాళ్ళకే నమ్మకంలేదు. భయపడుతున్నారు. అందుకే మేము ఒకటి మాట్లాడితే వాళ్ళు ఒకటి ప్రచారం చేసుకుంటున్నారు" అంటూ కడియం శ్రీహరి పేర్కొన్నారు.

## జగిత్యాల వాణిజ్య శాఖ కార్యాలయంలో అధికారుల సోదాలు

**యదార్థవాది, జగిత్యాల, 14 డిసెంబర్ :** జగిత్యాల వాణిజ్య శాఖ కార్యాలయంలో అధికారులు తనిఖీలు చేసారు. కోట్ల రూపాయల జీఎస్టీ ఎగవేత జరిగినట్టు అనుమానాలతో సోదాలు చేసారు. స్టేట్ వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ కార్యాలయ అధికారులు ఈ సోదాలు చేసారు. మెయిల్ ఐడి, ఫోన్ నెంబర్ మార్పు తో ఫేక్ బిల్లులు చెల్లించనట్టు అనుమానాలు వున్నాయి. రద్దయిన సొసైటీల పేరుతో ఫేక్ బిల్లులు ద్వారా విక్రయాలు జరిగినట్టు సమాచారం . జగిత్యాలలో గతంలో ఓ ఆడిటర్ దగ్గర పనిచేసిన వ్యక్తి ఈ మోసానికి పాల్పడ్డట్టు వార్తలువచ్చాయి. ఆ వ్యక్తిపై గతంలో పలు కేసులు నమోదు అయ్యాయి. ఆ వ్యక్తి వారం రోజుల క్రితం 60 లక్షల కట్టారు. జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో విచారణ జరుపుతున్నారు.

## ఆ'రోగ'శ్రీ!

(మొదటి పేజీ తరువాయి భాగం)

సోకిన అసలు 'వ్యాధి'కి చికిత్స చేయకుండా... ప్యాకేజీని రూ.25 లక్షలకు పెంచుతామంటూ గొప్పలు చెబుతున్నారు. సరైన చికిత్స లభించనప్పుడు, నెట్‌వర్క్ ఆస్పత్రులు రోగులకు 'నో ఎంట్రీ' బోర్డు చూపిస్తున్నప్పుడు ప్యాకేజీ పాతికలక్షలైతే ఏంటి... కోటి అయితే ఏంటి? అనేదే అసలు ప్రశ్న!

### పేద రోగులకు పాత కష్టాలు...

ప్రభుత్వాసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందడం లేదు. ప్రైవేటు ఆస్పత్రులు ఆరోగ్యశ్రీలో వైద్యం చేయని దుస్థితి. వెరసి శస్త్ర చికిత్సల కోసం రోగులు నెలల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోగ్యశ్రీ రోగులను సిఫారసులతో ఆస్పత్రిలో చేర్చుకున్నా... ఐసీయూ మొహం కూడా చూపించడంలేదు. ఆరోగ్యశ్రీ వార్డులు ప్రత్యేకంగా ఉంటాయి కానీ... ఐసీయూలు మాత్రం ఉండవు. ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ తమకు గిట్టుబాటు కాదని, బిల్లులు పెండింగ్‌లో పడుతున్నాయని చాలా నెట్‌వర్క్ ఆస్పత్రులు గగ్గోలు పెడుతున్నాయి. డబ్బులు కడితే తప్ప ఐసీయూలో చేర్చుకోబోమని తేల్చి చెబుతున్నాయి. ఐసీయూలో చేర్చకుండా శస్త్రచికిత్సలు చేయడం కుదరదని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. జ్వరం, జలుబు, దగ్గుకు కూడా ఆరోగ్యశ్రీ ఇచ్చేస్తున్నామంటూ ప్రభుత్వం ప్రచారం చేయడం తప్ప.. క్షేత్రస్థాయిలో కేన్సర్ రోగులను కూడా నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో చేర్చుకోని దుస్థితి నెలకొంది. దీంతో... గతంలోలాగా నిరుపేద రోగులు ఆరోగ్యం కోసం అప్పులపాలై, ఆస్తులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది.

### ఎన్నికల 'ప్యాకేజీ'

ప్రస్తుతం ఆరోగ్యశ్రీ ద్వారా ఒక కుటుంబం ఏడాదికి రూ.5 లక్షల వరకూ ఉపయోగించుకోవచ్చు. అంతకుమించితే రోగులు సొంతంగా భరించాలనే నిబంధన ఉంది. మెజారిటీ శస్త్రచికిత్సలకు రూ.5 లక్షలకు మించి ఖర్చు కాదు. గుండె, లివర్, ఊపిరితిత్తులు, కిడ్నీ మార్పు వంటి పెద్ద చికిత్సలకు మాత్రమే ఎక్కువ మొత్తం ఖర్చు అవుతుంది. ఇలాంటి శస్త్ర చికిత్సలకు ఇప్పటికే ఆరోగ్యశ్రీలోనే రూ.10లక్షల నుంచి రూ.15 లక్షల ప్యాకేజీలు అమలవుతున్నాయి. కేన్సర్ రూ.6 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ ద్వారా ఇచ్చే అవకాశం ఉంది. అయితే... నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. శస్త్ర చికిత్సల ప్యాకేజీ పెంపు గురించి అసలే పట్టించుకోవడం లేదు. ఈ రెండు పనులు చేయకుండా కుటుంబానికి రూ.25 లక్షలు కాదు కోటి రూపాయలు ఇచ్చినా పెద్దగా ప్రయోజనం ఏమి ఉండదు. ఈ విషయం సీఎం, మంత్రులు, అధికారులు అందరికీ తెలుసు. కానీ, నెట్‌వర్క్ ఆస్పత్రులు అడుగుతున్న ప్యాకేజీల జోలికి వెళ్లకుండా ప్రజలు అడగపోయినా, వారికి అవసరం లేకపోయినా ఎన్నికల స్టంట్‌లో భాగంగా కుటుంబ ప్యాకేజీని రూ.25 లక్షలకు పెంచుతున్నారు. దీనిపై ఈ నెల 18వ తేదీన సీఎం జగన్ ప్రకటన చేసే అవకాశముంది.

### చికిత్సల సంగతేంటి?

ఆరోగ్యశ్రీ కింద చికిత్సలకు అందించే మొత్తం (ప్యాకేజీ) సరిపోవడంలేదని, దానిని పెంచాలని నెట్‌వర్క్ ఆస్పత్రులు గగ్గోలు పెడుతున్నాయి. ఆరోగ్యశ్రీ సేవలు నిలిపేస్తామని ప్రభుత్వానికి నోటీసులు కూడా ఇచ్చాయి. అధికారులు ప్యాకేజీల పెంపుపై కమిటీ వేసి సరిపెట్టేశారు. కేవలం శస్త్ర చికిత్సలకు సంబంధించి ఆస్పత్రులకు చెల్లించే ప్యాకేజీలు పెంచకపోవడం వల్లనే పేదలు ఆరోగ్యశ్రీకి దూరం అవుతున్నారు.

ప్రభుత్వం చెల్లించే మొత్తం సరిపోకపోవడంతో నెట్‌వర్క్ ఆస్పత్రులు శస్త్ర చికిత్సలు చేయడం లేదు. ఎవరైనా రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు సిఫారసు చేస్తే తప్ప రోగుల్ని ఆస్పత్రుల్లో చేర్చుకోవడం లేదు. ఆ తర్వాత కూడా వారి నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. శస్త్ర చికిత్సకు అయ్యే ఖర్చులో సగం ఆరోగ్యశ్రీ నుంచి డ్రా చేసుకుని, మిగిలిన సగాన్ని రోగుల వద్ద నుంచి వసూలు చేస్తున్నారు. రోగులు ఆస్పత్రుల్లో చేరే ముందే... డబ్బులు కట్టేందుకు అంగీకరిస్తేనే శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. లేకుంటే తమ వల్ల కాదని తేల్చి చెప్పేస్తున్నారు. ఇది బహిరంగ రహస్యమే!

మరోసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు. ముందుగా ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ గడ్డం ప్రసాద్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా అధికారికంగా ప్రకటించారు. ఆ తరువాత స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గడ్డం ప్రసాద్‌ను స్పీకర్ గా ఎంపిక చేయడంపై అన్ని పార్టీలు సహకరించాయన్నారు. అసెంబ్లీ స్పీకర్‌గా తొలి సారి దళిత నేతను ఎంపిక చేయడం చాల సంతోషంగా ఉందన్నారు. సభాపతిని పోడియం వరకూ తీసుకెళ్లి స్పీకర్ చైర్‌లో కూర్చోబెట్టి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆ తరువాత క్యాబినెట్ మంత్రులు ఒక్కొక్కరుగా పోడియం వద్దకు వెళ్లి స్పీకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, దానం నాగేందర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు కరచాలనం చేస్తూ అభినందనలు అందజేశారు. గడ్డం ప్రసాద్ రాజకీయ ప్రస్థానాన్ని ఒక్క సారి పరిశీలించినట్లయితే ఎంపీటీసీగా తొలి అడుగు వేసి.. నేడు శాసనసభాపతిగా ఎన్నికయ్యారు. ఈయన 21 ఏళ్ల ప్రాయంలోనే రాజకీయాల్లోకి వచ్చారు. ఈయన 1964లో మర్పల్లిలో జన్మించారు. 1984లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 2008 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా



బరిలో నిలిచారు. వికారాబాద్‌లో అఖండ విజయాన్ని సాధించారు. 2009లో మరోసారి ఎమ్మెల్యేగా విజయం తన ఖాతాలో వేసుకొని 2012లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2014, 2018 ఎన్నికల్లో వరుసగా ఓటములు చవిచూడాల్సి వచ్చింది. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా గడ్డం ప్రసాద్‌ను నియమించారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వికారాబాద్ నుంచి పోటీలో నిల్చొని మరోసారి గెలుపొందారు.స్పీకర్‌గా గడ్డం ప్రసాద్‌కుమార్ అభ్యర్థిత్వానికి బీజేపీకి మినహా మిగిలిన అన్ని పార్టీల మద్దతు లభించింది. ఆయనకు 63 మంది కాంగ్రెస్ సభ్యులు, 39 మంది బీఆర్ఎస్ సభ్యులు, ఏడుగురు ఎంఐఎం, సీపీఐకి చెందిన ఒక ఎమ్మెల్యే మద్దతు లభించినట్టయ్యింది. దీంతో ఏకగ్రీవంగా ఎన్నికై సభాపతి స్థానంలో కూర్చున్నారు గడ్డం ప్రసాద్

## నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేయాలి

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**యదార్థవాది,నారాయణపేట, 14 డిసెంబర్ :** జిల్లాలో నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి పకడ్బందీగా ఇంటరాగేషన్ రిపోర్ట్ తయారు చేసి కోర్టు లో చార్జి వేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలనీ జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సర్కిల్ ఇన్స్పెక్టర్లతో నెలవారి నేరసమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సర్కిల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ సమగ్ర విచారణ ద్వార నిందితులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూరేలా అధికారులు అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల అభ్యర్ధనలు ఫిర్యాదులు సమాచారం సహాయం కోసం వచ్చే వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు.

పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ త్వరితగతిన న్యాయస్థానం ద్వార తీర్పు వెలువడేలా చేసి శిక్షల రేటును పెంచాలని కోరారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలి అన్నారు ఫోక్సో ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జీ షీట్ దాఖలు చేయాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా పట్టణాలలో, గ్రామాలలో ఏర్పాటు చేసిన



సీసి కెమెరాలలో పని చేయని వాటిని గుర్తించి అందు బాటులో తీసుకురావాలని సూచించారు జిల్లా లో సీసీ కెమెరాలను మరింత పెంచేందుకు వాటి గురించి ప్రజలకు అవగాహన కల్పించి, సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకునేల చూడాలని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై పూర్తిస్థాయి నిఘా ఉంచి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకావాలని సూచించారు. ఈనెల 30వ తేదీ వరకు జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున బాధితులు తమ కేసులను పరిష్కరించుకునేందుకు మంచి అవకాశం అని వారు సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సిఐ లు రవి బాబు, జనార్ధన్, రమ్ లాల్, రాజేందర్, ఎస్ ఐ సునిత పాల్గొన్నారు.

## నేడు కేసీఆర్ డిశ్చార్జి

### బీఆర్ఎస్ అధినేతను పరామర్శించిన మాజీ స్పీకర్, మాజీ మంత్రులు

**యదార్థవాది,హైదరాబాద్, 14 డిసెంబర్ :** యశోద దవాఖానలో ఏడు రోజులుగా చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ అధినేత, పార్టీ శాసనసభా పక్షనేత కేసీఆర్ శుక్రవారం డిశ్చార్జి కానున్నారు. ఈ విషయాన్ని వైద్యులు ప్రకటించారు. దవాఖాన నుంచి నేరుగా ఆయన బంజారాహిల్స్ నందినగర్‌లోని ఇంటికి రానున్నారు. గురువారం దవాఖానలో కేసీఆర్‌ను పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రు లు పరామర్శించారు. పెద్దమ్మతల్లి ఆలయ అర్చకులు కేసీఆర్ త్వరగా కోలుకోవాలని దీవించారు.

### కేసీఆర్‌ను పరామర్శించినవారిలో..

గురువారం కేసీఆర్‌ను పరామర్శించినవారిలో ఎంపీ బొర్లకుంట వెంకటేశ్‌నేత, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, నవీన్ కుమార్, ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి, గంగుల కమలాకర్, ప్రముఖ వ్యాపారవేత్త సీఎల్ రాజం దంపతులు, సినీనటుడు నరేశ్, మాజీ ఎమ్మెల్యేలు వీ శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్యయాదవ్, కంచర్ల భూపాల్‌రెడ్డి, దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు, సోమా



భరత్‌కుమార్, మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల బాలరాజు, కోలేటి దామోదర్, ఆంజనేయగౌడ్, సతీశ్‌రెడ్డి, పల్లె రవికుమార్, బీఆర్ఎస్ ఎన్నారై గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల, రాము, గాయకుడు దరువు ఎల్లన్న, ఆంధ్రప్రభ మేనేజింగ్ డైరెక్టర్, ఎడిటర్ ఇన్‌చార్జ్ ఎండీ ముత్తా గౌతమ్ తదితరులు ఉన్నారు.

### ఎమ్మెల్సీ కవితను కలిసిన సినీ ప్రముఖులు

ప్రముఖ సినీ దర్శకుడు జీవన్‌రెడ్డి, నటుడు సందీప్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు.

## సాగర్ ఆయకట్టుకు క్రాప్ హాలిడే?

### సాగర్ నుంచి నీటి విడుదలపై చేతులెత్తేసిన నీటిపారుదల శాఖ

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** ఈ ఏడాది యాసంగి సీజన్‌లో నాగార్జునసాగర్ ఆయకట్టుకు చుక్కనీరు కూడా ఇవ్వడం సాధ్యం కాదని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ తేల్చేసింది. దీంతో సాగర్ ఆయకట్టుకు క్రాప్‌హాలిడే తప్పదని అధికారులు భావిస్తున్నారు. అయితే, ఈ యాసంగిలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద 28.95 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీటిని అందించాలని నిర్ణయించింది. ఇది గత యాసంగిలో నిర్దేశించిన లక్ష్యం 33.46 లక్షల ఎకరాల కంటే తక్కువ.

ఈ మేరకు సాగునీటి పారుదల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఈ ఏడాది కృష్ణానది పరీవాహక ప్రాంతంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురువకపోవడం, ఎగువ నుంచి వరదలు రాకపోవడంతో నాగార్జునసాగర్, శ్రీశైలం రిజర్వాయర్లు వెలవెలబోతున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటినిల్వ మట్టం 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 157.61 టీఎంసీలే అందుబాటులో ఉన్నాయి. అందులో 105.70 టీఎంసీలను తెలంగాణ వాటాగా కేటాయించారు. వీటిని తాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుంది.

ఈ నేపథ్యంలో ఆశించిన స్థాయిలో నీటినిల్వలు లేకపోవడంతో సాగర్ ఎడమ కాలువ కింద ఆయకట్టుకు యాసంగి సీజన్‌లో సాగునీరు ఇవ్వలేమని అధికార యంత్రాంగం తేల్చింది. ఎడమ కాలువ కింద మొత్తంగా 6.40 లక్షల ఎకరాలు ఉండగా, ఈ యాసంగిలో ఒక్క ఎకరాకు కూడా నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీశైలం ప్రాజెక్టులో 57 టీఎంసీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, కల్వకుర్తి ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు యాసంగి సీజన్‌లో సాగునీరివ్వలేని పరిస్థితి నెలకొన్నది. నెట్టెంపాడు కింద 5 వేల ఎకరాలకు, మూసీ ప్రాజెక్టు కింద 30 వేల ఎకరాలకు మాత్రమే సాగునీరివ్వాలని అధికారులు ప్రతిపాదించారు. కృష్ణా బేసిన్ వెలవెలబోతున్నప్పటికీ, గోదావరి బేసిన్‌లోని భారీ, మధ్యతరహా ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతుండటం కాస్తంత ఊరట. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల్లోని ప్రస్తుత నీటి నిల్వలు, ఆయకట్టు విస్తీర్ణం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ఏ ప్రాజెక్టు కింద ఎన్ని లక్షల ఎకరాలకు ఈ యాసంగిలో సాగునీరు అందించాలనే దానిపై రాష్ట్రస్థాయి సమగ్ర నీటి ప్రణాళిక, నిర్వహణ కమిటీ (ఎస్‌సీఐఈఏఎం) తాజాగా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. సదరు ప్రతిపాదనలపై టెరిటోరియల్ వారీగా చీఫ్ ఇంజినీర్లతో ఈఎన్సీ మురళీధర్ బుధవారం చర్చించారు.

గౌడ్ గురువారం అసెంబ్లీలో ఎంఎల్ఏగా ప్రమాణం చేశారు. ఎంఎల్ఏగా ప్రోటెం స్పీకర్



అక్బరుద్దీన్ ఒవైసీ ఆయనతో ప్రమాణం చేయించారు. 2014 నుంచివరుసగా మూడో సారి ఎంఎల్ఏగా ఎన్నికై సికింద్రాబాద్ లో హ్యాట్రిక్ సాధించిన పద్మారావు గౌడ్ తొలుత 2004 లో ఎం ఎల్ ఏ గా ఎన్నికయ్యారు. అప్పటి ఎన్నికల్లో ఆయనను 3067 ఓట్ల మెజారిటీలభించింది. తెలంగాణ కోసం రాజీనామా చేసిన అయన ఆ ఉప ఎన్నికల్లో విజయం సాధించలేదు. అనంతరం 2014, 2018, 2023ల్లో వరుసగా ఎం ఎల్ ఏ గా ఎన్నికయ్యారు. ప్రతి ఎన్నికల్లో ఆయనసాధించిన మెజారిటీ పెరుగుతూ తాజాగా 45,240 ఓట్ల ఆధిక్యతను సాధించి సికింద్రాబాద్ లో హ్యాట్రిక్ తో ఎం ఎల్ ఏ రికార్డు ను నెలకొల్పారు. ఈ సందర్భంగా అయన ను నియోజకవర్గం లో పలువురు అభినందనలు తెలిపారు.

## వాణిజ్య భవనంలో అగ్నిప్రమాదం

**యదార్థవాది, కామారెడ్డి, 14 డిసెంబర్:** జిల్లా కేంద్రంలోని అయ్యప్ప షాపింగ్ మాల్‌లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. అర్థరాత్రి మంటలు చెలరేగాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన ప్రదేశానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్రాలు చేశారు.

అయితే లోపలకు వెళ్లే అవకాశం లేకపోవడంతో షాపింగ్ మాల్ పూర్తిగా దగ్ధమైంది. మంటలు ఎగిసిపడుతుండడంతో అయ్యప్ప షాపింగ్ మాల్ ప్రక్కన ఉన్న ప్రైవేట్ అసుపత్రిని అదికారులు ఖాళీ చేయించారు. పోలీస్, అగ్నిమాపక, రెవిన్యూ, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో చర్యలు కొనసాగుతున్నాయి.ఈ ప్రమాదంలో కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. అయితే ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తో జరిగిందా? లేక ఎవరైనా కావాలని నిప్పు పెట్టారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## 15 మంది ఎంపీల సస్పెండ్

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** పార్లమెంట్‌లో ఒక్కరోజే 15 మంది ఎంపీలు సస్పెండ్ అయ్యారు. ప్రొసీడింగ్స్ సమయంలో సభకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినందుకు సస్పెన్షన్ వేటు వేశారు. వీరిలో 14 మంది లోక్‌సభకు చెందిన ఎంపీలుండగా..మరొకరు రాజ్యసభ ఎంపీ. కనిమొళి కరుణానిధి, మాణికం ఠాగూర్, పీఆర్ నటరాజన్ సహా పలువురు ఎంపీలపై ఈ వేటు పడింది. రాజ్యసభ ఃఓఅ ఎంపీ డెరెక్ ఒబ్రియెన్ సస్పెన్షన్‌కి గురైన కాసేపటికే 14 మంది ఎంపీలూ సస్పెండ్ అయ్యారు. పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై రెండు సభల్లోనూ పలువురు ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేశారు. దీనిపై చర్చ జరగాల్సిందేనని పట్టుబట్టారు. ఈ కారణంగా ప్రొసీడింగ్స్‌కి అంతరాయం కలిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ ఎంపీలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. హోం మంత్రి అమిత్‌షా ఈ ఘటనపై స్టేట్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనల కారణంగా సభ సజావుగా సాగలేదు. దీనిపై అసహనం వ్యక్తం చేసిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఆ ఎంపీలందరినీ సస్పెండ్ చేస్తూ ఓ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ క్రమంలోనే జోషి కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఇప్పటికే హోంశాఖకి లేఖ రాశారని వివరించారు. ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కోరినట్టు వెల్లడించారు. కానీ...ప్రతిపక్షాలు మాత్రం దీన్ని రాజకీయం చేయాలని చూస్తున్నాయని మండి పడ్డారు. "పార్లమెంట్ హౌజ్ భద్రతపై స్పీకర్ రివ్యూ చేశారు. హోం శాఖ సెక్రటరీకి ఇప్పటికే ఓం బిర్లా లేఖ రాశారు. ఉన్నత స్థాయి విచారణ జరిపించాలని కోరారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి"

### భద్రతా వైఫల్యంపై మోడీ రివ్యూ

పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై రెండు సభల్లోనూ పెద్ద ఎత్తున వాదనలు జరిగాయి. కచ్చితంగా దీనిపై చర్చ జరగాల్సిందేనని ప్రతిపక్ష ఎంపీలు పట్టుబట్టారు. ఈ విషయంలో చాలా సేపటి వరకూ అలజడి కొనసాగింది. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌కర్‌తో గొడవ పడినందుకు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్‌ని సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్ర మోదీ అత్యున్నత స్థాయి భేటీకి పిలుపునిచ్చారు. భద్రతా వైఫల్యంపై చర్చించేందుకు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ మంత్రులతో పాటు భద్రతా అధికారులు, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్ హాజరయ్యారు. అటు ఎ.ఐ.ఆ.ఎ.ం కూటమి నేతలు కూడా సమావేశమయ్యారు. భద్రతా వైఫల్యంపై సభలో ఏం మాట్లాడాలో ఈ భేటీలో చర్చించుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో ఈ సమావేశం జరిగింది. భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రతిపక్ష ఎంపీలు.

అంతే కాదు. ఇదే విషయంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్మునీ కలవాలని భావిస్తున్నారు. అయితే...లోక్‌సభలో భద్రతా వైఫల్యంపై ఆందోళన చేసినందుకు గానూ ఐదుగురు కాంగ్రెస్ ఎంపీలు సస్పెండ్ అయ్యారు. క్రమశిక్షణా చర్యల కింద ఈ నిర్ణయం తీసుకున్నారు. మొత్తంగా ఈ ఆందోళనల కారణంగా ఆరుగురు ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ మేరకు అధికారికంగా ఓ తీర్మానం విడుదల చేశారు. ఐదుగురినీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు.




**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ముందు ప్రమాణం చేయమని ముందే చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉన్నామని గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ అన్నారు. గురువారం అసెంబ్లీ సమావేశాలకు రాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు. సందర్భంగా అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యేలందరూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు ప్రమాణం చేశామన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటిలతో అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పుల పాలు చేసి వెళ్ళిపోయారన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా అమలు చేస్తుందని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలకు నిధులు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుంచి తెస్తారా? లేక ఇటలీ నుంచి తెస్తారా...? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. ఆ పార్టీపై తమ యుద్ధం మొదలైందని రాజసింగ్ పేర్కొన్నారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీల అమలు జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడతామని వ్యాఖ్యానించారు. మహేశ్వర్ రెడ్డి ప్రగతి భవన్‌ను స్టడీ సర్కిల్‌గా మారుస్తామని హామీ ఇచ్చి మరిచారన్నారు. రైతు బంధులో కోత విధించడం సరైంది కాదన్నారు.

# ఫార్మాసిటీ రద్దుతో గందరగోళం

**48 ఎకరాల్లో రూ.5,809 కోట్లతో అమెజాన్ డాటా సెంటర్ యూనిట్ల ఏర్పాటుకు ముందుకొచ్చిన 350 కంపెనీలు**

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** రంగారెడ్డి జిల్లా పరిధిలో ఫార్మాసిటీ ఏర్పాటు కోసం గత కొన్ని సంవత్సరాలుగా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలన్నీ ఒక్కసారిగా నిలిచిపోయాయి. ఫార్మాసిటీ స్థానంలో మెగా టౌన్‌షిప్‌లతో కొత్త సిటీని ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకోవడం తెలిసిందే. బుధవారం సీఎం నిర్వహించిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకోవడం రంగారెడ్డి జిల్లా పరిధిలో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం అక్కడ మెగాసిటీని ఏర్పాటు చేయాలని చూస్తుండగా.. ఎలాగూ ఫార్మాసిటీని రద్దు చేసినందున తమ భూములు తమకిస్తే బాగుంటుందని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.

### దేశంలోనే అతిపెద్ద ఫార్మాసిటీ

రంగారెడ్డి జిల్లా పరిధిలో దేశంలోనే అతి పెద్ద ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇబ్రహీంపట్నం, మహేశ్వరంతోపాటు కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని కడ్తాల్ మండలంలో దాదాపు 19,400 ఎకరాల భూమిని సేకరించాలని గత ప్రభుత్వం తొలుత నిర్ణయించింది. ఈ మేరకు భూసేకరణ ప్రకియను చేపట్టింది. అనంతరం కడ్తాల్ గ్రామ పరిధిలోని భూసేకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకొన్నది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని యాచారం మండలం మేడిపల్లి, నానక్‌నగర్, కుర్మిద, నక్కర్త, ముచ్చర్ల, సాయిరెడ్డిగూడెంతోపాటు మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల పరిధిలోని ఉట్లపల్లి, పంజాగూడ, మీర్‌ఖాన్‌పేట, తిమ్మాయిపల్లి, మహ్మద్‌నగర్, కందుకూరు, సర్వరావులపల్లి తదితర గ్రామాల పరిధిలోని 14,300 ఎకరాలను సేకరించాలని నిర్ణయించారు. ఇప్పటివరకు ఇందులో 12,300 ఎకరాల భూసేకరణ కూడా పూర్తవగా, ఇందులో సుమారు 9,400 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నది. మిగిలిన పట్టా, అసైన్డ్ భూములకు ప్రభుత్వం పలు మార్గాల్లో పరిహారం ఇచ్చింది. పట్టా భూములు ఇచ్చిన వారికి ఎకరాకు రూ.18 లక్షలతో పాటు అభివృద్ధి చేసిన 121 గజాల ప్లాటు (ఒక గుంట), ఆ ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. కోర్టును ఆశ్రయించిన కొందరు రైతులకు ఎకరాకు గరిష్ఠంగా రూ.26 లక్షలు వచ్చాయి. అసైన్డ్ భూములు కోల్పోయినవారికి ఎకరాకు రూ.7.50-8.00 లక్షలు ప్రభుత్వం చెల్లించింది. వీరికి ఎకరాకు అభివృద్ధి చేసిన 121 గజాల ప్లాటుతోపాటు ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు నగదు పరిహారం గతంలోనే చెల్లించింది. సేకరించిన భూముల్లోనే 600 ఎకరాల మేర లేఅవుట్‌ను అభివృద్ధి చేసి, భూములు ఇచ్చిన వారికి ప్లాట్లను పంపిణీ కూడా చేశారు.

### ఆ భూములు రైతులకే ఇవ్వాలి: మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ప్రభుత్వం ఫార్మాసిటీని రద్దుచేస్తే ఆ భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేవారు. అధికారంలోకి వస్తే ఫార్మాసిటీలో భూములు కోల్పోయిన రైతులకు ఆ భూములను తిరిగి ఇప్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, ఆ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ప్రభుత్వం ఫార్మాసిటీని రద్దుచేసి ఆ భూములను రియల్‌ఎస్టేట్ సంస్థలకు కట్టబెట్టి వ్యాపారం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. ఈ ప్రాంత అభివృద్ధితోపాటు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గత ప్రభుత్వం పొల్యూషన్ రహిత ఫార్మాసిటీ ఏర్పాటు చేస్తామంటే మెజార్టీ రైతులు ఒప్పుకుని భూములు ఇచ్చారని తెలిపారు.

# 100 ఎకరాల్లో కొత్త హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి భాగం)

భవనాన్ని ఆధునికీకరించి సిటీ కోర్టుకు లేదా ఇతర కోర్టు భవనాలకు వినియోగించుకునేలా చూస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వైపు వెళ్తుండగా బుద్వేల్ రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయ రహదారిని ఆనుకుని ప్రభుత్వం హైకోర్టు నిర్మాణానికి గుర్తించిన భూమి ఉంది. ఇక్కడ వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాలకు చెందిన స్థలాలు ఉన్నాయి. ఇందులో ఉద్యోగుల క్వార్టర్లు, ఖాళీ భూములే ఎక్కువగా ఉన్నాయి. ఈ స్థలాల గురించి ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారులతో మాట్లాడినట్లు సమాచారం.

- బీఆర్ఎస్ ప్రభుత్వం 12, 14 గంటలకు మించి విద్యుత్ ఇవ్వలేదు
- శుక్రవారం శాసనసభ సమావేశాల ఎజెండాపై నిర్ణయం
- మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి



**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో కౌన్సిల్ సమావేశాలు, ఇప్పుడు ఉన్న అసెంబ్లీలో శాసనసభ జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ..పార్లమెంట్ తరహాలో అసెంబ్లీ ఉండబోతోందని అన్నారు. ఎంసీహెచ్‌ఆర్డీలో ఉన్న కాళీ స్థలంలో తన క్యాంపు ఆఫీస్ నిర్మాణం చేస్తామన్నారు. ప్రజా భవన్‌లో ఇంకో బిల్డింగ్ ఉందని.. అది ఇంకో మంత్రికిఇస్తామన్నారు. రాయదుర్గం నుంచి ఎయిర్పోట్‌కు మెట్రో ఉ... కొత్తగా ఎలాంటి భవనాలు నిర్మించబోమని స్పష్టం చేశారు.

శాసనసభ భవనాలను సమర్థంగా వాడుకుంటా మన్నారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం విద్యుత్ 12, 14 గంటలకు మించి ఇవ్వలేదన్నారు. శ్వేతపత్రాలు సహా అన్ని అంశాలపై అందరితో చర్చించి సమయం వచ్చినప్పుడు విడుదల చేస్తామని తెలిపారు. రేపు (శుక్రవారం) బీఏసీ సమావేశం ఉంటుం దన్నారు. శాసనసభ సమావేశాల ఎజెం డాపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.



**యదార్థవాది, న్యూఢిల్లీ, 14 డిసెంబర్:** జంతర్ మంతర్ వద్ద జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో భాగంగా బీసీలకు పొలిటికల్ రిజర్వేషన్ కల్పించాలని రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు ఆందోళనలు చేపట్టారు. ధర్నాలో భాగంగా బీసీవై పార్టీ సంగారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణరాష్ట్ర కార్యదర్శి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రాజకీయపరంగా బీసీలను అణగదొక్కుతూనే ఉన్నారు కానీ బీసీలకు బంగారు భవిష్యత్తు చూపే విధంగా ఏ ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ వహించకుండా కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుతున్నారే గాని బీసీలకు ప్రత్యేకంగా పొలిటికల్ రిజర్వేషన్ కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వనికి అధ్యక్షత వహించి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి గారి దృష్టికి బీసీల పొలిటికల్ రిజర్వేషన్ గురించి మరియు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సమస్యలను పరిష్కరించటకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. ధర్నాలో భాగంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ భద్రత కుదింపు

- పదేండ్ల సీఎంకు కేవలం 'వై' క్యాటగిరీ భద్రత?
- నాయకుడికి కేవలం 'వై' క్యాటగిరీ భద్రత?
- కేటీఆర్, హరీశ్, మాజీ మంత్రులకు 2+2
- మాజీ ఎమ్మెల్యేల నుంచి గన్‌మెన్ వాపస్
- భద్రత ముప్పులేదని పోలీసుశాఖ అంచనా



**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు భద్రత కుదిస్తున్నట్టు రాష్ట్ర పోలీసుశాఖ తెలిపింది. కేటీఆర్, హరీశ్‌రావు సహా గెలిచిన మాజీ మంత్రులకు ఎమ్మెల్యేలకు కేటాయించే భద్రతనే ఇచ్చినట్టు తెలిసింది. మాజీ సీఎం, క్యాబినెట్ ర్యాంకు కలిగిన ప్రతిపక్ష నేతగా కేసీఆర్‌కు ప్రస్తుతం 'వై' క్యాటగిరీ భద్రతను కేటాయించినట్టు సమాచారం. థ్రెట్ పర్సప్షన్ రేట్(టీపీఆర్)కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తున్నది. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన మాజీ మంత్రులకు కూడా 2o2 భద్రతను కొనసాగిస్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నుంచి ఓడిపోయిన ఎమ్మెల్యేలందరికీ భద్రతను పూర్తిగా తీసివేశారు. ఇటీవల ప్రజాప్రతినిధుల భద్రతపై ఇంటెలిజెన్స్‌శాఖ సమీక్ష నిర్వహించి.. మాజీ ప్రజాప్రతినిధులు, మంత్రులకు ప్రాణహాని, ఇతరుల నుంచి ముప్పుగానీ లేదని అంచనాకు వచ్చి వారి భద్రత తొలగించింది. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ నుంచి గన్‌మెన్‌లను రీకాల్ చేశారు.

### ఎస్కార్ట్ వాహనం.. ఇంటిముందు సెంట్రీ

కేసీఆర్‌కు 'వై' క్యాటగిరీ భద్రత ఇచ్చినట్టు తెలిసింది. ఆయన వెంట నిత్యం నలుగురు భద్రతా సిబ్బంది, ఎస్కార్ట్, పైలట్ వాహనాలు ఉంటాయి. పదేండ్లు సీఎంగా చేసిన వ్యక్తికి 'నోన్ సోర్స్' నుంచి లేదా 'అన్‌నోన్ సోర్స్' నుంచి ప్రమాదం పొంచి ఉండొచ్చు. కేసీఆర్ భద్రతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేసీఆర్ ఇంటి ముందు ఓ సెంట్రీతో పా టు మరో ఇద్దరిని భద్రతగా ఉంచే అవకాశం ఉన్నది. మావోయిస్టులు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా, నేటి కీ పోస్టర్లు విడుదల చేస్తున్నా భద్రతను తగ్గించటం అనుమానాలను రేకెత్తిస్తున్నది. ప్రస్తుతం కేసీఆర్ తుంటి సర్జరీతో యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఆరోగ్యం మెరుగైన వెంటనే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లనున్నారు. ఆయన భద్రతపై ఇంటెలిజెన్స్ విభాగం మరోసారి పునరాలోచించాలనే డిమాండ్ వినిపిస్తున్నది. కేసీఆర్‌కు ఏ తరహా క్యాటగిరీ భద్రత కేటాయించారో ఇప్పటివరకు చెప్పలేదు.

### ప్రస్తుతం 2+2 మాత్రమే

ఐటీశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్రపంచ దృష్టిని ఆకర్షించిన కేటీఆర్‌కు సైతం సాధారణ ఎమ్మెల్యేకు ఇచ్చిన భద్రతనే కేటాయించారు. హరీశ్‌రావుకూ 2+2 భద్రత ఇచ్చారు. ఓ సెలబ్రిటీగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్‌కు ఎమ్మెల్యేలతో సమానంగా భద్రత ఇవ్వటంపై పార్టీశ్రేణుల్లో అసహనం వ్యక్తమవుతున్నది. గురువారం వరకు మాజీ మంత్రులకు 2o2 భద్రత ఉన్నదని, సాయంత్రం నుంచి వారిని కూడా వాపస్ తీసుకున్నారని తెలిసింది. మా జీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేల గన్‌మెన్లను వాపస్ తీసుకోవాలని జిల్లాల యంత్రాంగానికి అడిషనల్ డీజీ నుంచి ఆదేశాలు వెళ్లాయి. బీఆర్ఎస్ మాజీ మంత్రులు ప్రస్తుత ఎమ్మెల్యేల భద్రతపై ఐఎస్‌డబ్ల్యూ మరోసారి సమీక్షించనున్నట్టు తెలిసింది. ప్ర మాద ముప్పును అంచనా వేసి, భద్రత పెంచాలా? లేదా? అనేది నిర్ణయించనున్నారు. గెలిచిన ఎమ్మెల్యేలకు యథావిధిగా భద్రత కొనసాగనున్నది. బీజేపీ నుంచి రాజాసింగ్, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ ఒవైసీకి భద్రతను కొనసాగిస్తారని సమాచారం.

# లాకప్‌డెత్‌పై విచారణ చేయాలి

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** ఇటీవల నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం పాలెంతండాకు చెందిన నేనావత్ సూర్యనాయక్ లాకప్‌డెత్‌పై సమగ్ర విచారణ చేపట్టాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. గురువారం గిరిజన సంక్షేమశాఖ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ డీజీపీ రవిగుప్తాకు వినతిప్రతమి చ్చారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సత్యవతి మీడియాతో మాట్లాడుతూ అన్నదమ్ముల పంచాయితీలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి గిరిజనుడి మృతికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై సీనియర్ అధికారితో సమగ్ర విచారణ చేపట్టాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బెదిరింపులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపించారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం పదేండ్లు పాలించినా ఎక్కడా కవ్వింపు చర్యలకు పాల్పడలేదని గుర్తు చేశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తించాలని హితవు పలికారు. రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ దారితప్పుతున్నదని దాసోజు శ్రవణ్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ కక్షలకు పోలీసులు పావులుగా మారుతున్నారని పేర్కొన్నారు. తమ ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేస్తామని డీజీపీ హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన మంత్రులు

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు పథకానికి సంబంధించిన నిధుల విడుదలపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మొదటి సంతకం చేశారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పై రెండవ సంతకం చేశారు. రాష్ట్ర సచివాలయంలో ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ మంత్రిత్వ శాఖల బాధ్యతలు స్వీకరించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. వేద పండితుల మంత్రాల మధ్యలో తన ఛాంబర్లోకి ప్రవేశించారు. ఆ తరువాత తన కుర్చీలో కూర్చొని కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మహాలక్ష్మి పథకం సంబంధించిన ఫైళ్లను అందజేశారు కార్యదర్శులు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సబ్సిడీని 374 కోట్ల రూపాయలు ఆర్టీసీకి విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తొలి సంతకం చేశారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయాన్ని 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా 298 కోట్ల రూపాయలను వైద్య ఆరోగ్య శాఖకు విడుదల చేస్తూ రెండవ సంతకం చేశారు. విద్యుత్ సబ్సిడీ 996 కోట్ల రూపాయలు విడుదల ఫైలు పై మూడో సంతకం చేశారు. సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్ల కొరకు 75 కోట్ల రూపాయలు వివిధ శాఖల మంజూరుకు సిఫారసు చేసిన ఫైలుపై నాలుగో సంతకం చేశారు. ఇలా చెప్పిన ఆరు గ్యారెంటీలలో ఒక్కొదానికి అవసరమైనన్ని నిధులను విడుదల చేస్తూ పథకాలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా సాఫీగా కొనసాగించేందుకు తగు కార్యాచరణను రూపొందిస్తున్నారు.

### వార్నింగ్ ఇచ్చిన శ్రీధర్ బాబు

ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మినిస్టర్‌గా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బాధ్యతలు స్వీకరించారు. ఉదయం 9 గంటల సమయంలో తన ఛాంబర్‌లో శాస్త్రోక్తంగా తన సీట్లు కూర్చున్నారు. అనంతరం బాధ్యతలు తీసుకున్న ఫైల్‌పై సంతకాలు చేశారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత అధికారులతో సమావేశమయ్యారు. తొలి సమావేశంలోనే అధికారులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు శ్రీధర్‌బాబు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసేలా లీకులు ఇస్తే మాత్రం సహించేది లేదని చెప్పేశారు. ఈ మధ్యకాలంలో ఓ కంపెనీ తెలంగాణ నుంచి వెళ్లిపోతోందని ప్రధాన మీడియాలో వార్తలు వచ్చాయి. దీన్ని అవకాశంగా తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం మొదలైపోయింది. దీంతో ప్రభుత్వం ఇలాంటి విషయంలో సీరియస్‌గా ఉండాలని చూస్తోంది. అందుకే ఇలాంటి లీకులు ఇవ్వొద్దని అధికారులకు సూచించారు శ్రీధర్‌బాబు. ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేసే పోస్టులు కానీ, తప్పుగా ప్రాజెక్టు చేసే వీలు అసలు ఇవ్వొద్దని అన్నారు. కావాలనే తప్పుడు ప్రచారం చేస్తే మాత్రం ఉపేక్షించవద్దని చెప్పారట. కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. హైదరాబాద్‌లో తన ప్లాంట్‌ను స్థాపించేందుకు ఆసక్తి చూపిన కార్నింగ్ సంస్థ చెన్నైకు తరలిపోతుందనే వార్త సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. దీంతో కాంగ్రెస్ వ్యతిరేకంగా పని చేసే వాళ్లంతా రెచ్చిపోయి పోస్టులు పెట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వచ్చిన భారీ మార్పు అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు పేల్చారు. దీనిపై ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు కానీ ఇప్పుడు బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌బాబు మాత్రం అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.

# ఎయిర్‌పోర్ట్ మెట్రో రూట్ మార్పు

(మొదటి పేజీ తరువాయి భాగం)

ప్రకటించారు. రాయదుర్గానికి బదులుగా పాతబస్తీలోని ఫలక్‌నుమా లేదా ఎల్బీనగర్ నుంచి శంషాబాద్‌కు మెట్రో నిర్మించే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. గురువారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. గత ప్రభుత్వం ప్రతిపాదించిన ఎయిర్‌పోర్ట్‌కు మెట్రోరైల్ మార్గాన్ని మార్చాలని నిర్ణయించామని తెలిపారు. ఫలక్‌నుమా మీదుగా శంషాబాద్‌కు వెళ్తే దగ్గరి దారి అవుతుందని, నిర్మాణ ఖర్చు తగ్గుతుందని చెప్పారు. అలాగే టీఎస్‌పీఎస్సీ ఉద్యోగ నియామకాలు, నోటిఫికేషన్ల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఇచ్చిన నోటిఫికేషన్లు, పరీక్షలు జరిగిన తీరు సహా అన్ని విషయాలపై విచారణ చేయిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర హైకోర్టులో ప్రభుత్వం అఫిడవిట్ వేయాల్సి ఉన్నదని, అందులో సమగ్ర సమాచారాన్ని అందజేస్తామని చెప్పారు. ధరణిపై అధికారులతో సమీక్ష నిర్వహించి 35 మాడ్యూల్స్‌పై సమగ్రంగా చర్చించామని అన్నారు. వీటిపై అధికారుల వద్ద సరైన సమాచారం లేదని, సమస్త వివరాలతో రావాలని ఆదేశించినట్టు వెల్లడించారు. అధికారులు పూర్తి సమాచారంతో వచ్చిన తర్వాత సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు.

### ప్రజాభవన్‌లోనే క్యాంపు కార్యాలయం!

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంగా జ్యోతిబాపూలే ప్రజాభవన్ సముదాయంలోని క్యాంపు కార్యాలయాన్నే వినియోగించుకోవాలని యోచిస్తున్నట్టు రేవంత్‌రెడ్డి చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ ఉపయోగించిన నివాసాన్ని ప్రస్తుత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కేటాయించగా అక్కడ ఉన్న జనహిత భవనంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. ఈ రెండు భవనాల మధ్య సీఎం క్యాంపు కార్యాలయం ఉన్నది. ఇదే భవనాన్ని తాను కూడా ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్టు సీఎం చెప్పారు. జూబ్లీ హిల్స్‌లోని తన నివాసాన్నే అధికారిక నివాసంగా ఉపయోగిస్తానని తెలిపారు. ఎంసీహెచ్ఆర్డీలో ఖాళీగా ఉన్న ఒకటిన్నర ఎకరాల స్థలంలో త్వరలోనే ఒక భవనాన్ని నిర్మించి సీఎం అధికారిక నివాసంగా ఉపయోగిస్తామని పేర్కొన్నారు. ప్రజాభవన్ సముదాయంలోని గెస్ట్‌హౌజ్‌ను ఎవరైనా మంత్రికి కేటాయిస్తామని లేదంటే స్టేట్ గెస్ట్ హౌజ్‌గా ఉపయోగిస్తామని చెప్పారు. ఈ భవనం పక్కనే ఉన్న పాత క్యాంపు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీలకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. తన కాన్వాయ్‌లోని వాహనాలకు నలుపురంగు వేయాలని అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. కొత్త వాహనాలు కొనడానికి తాను వ్యతిరేకినని పేర్కొన్నారు.

# కరాచీ బేకరీ గోడౌన్‌లో అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి భాగం)

పారిశ్రామిక వాడలో కరాచీ బేకరీ నిర్వాహకులు కొన్నేళ్ల క్రితం గోడౌన్ ఏర్పాటు చేశారు.

అందులోనే కిచెన్ నడుపుతూ కేక్‌లు, తినుబండారాలను తయారు చేస్తున్నారు. అక్కడి నుంచి జంట నగరాల్లోని బ్రాం చ్‌లు, దుకాణాలకు ఆహార పదార్థాలను సరఫరా చేస్తున్నారు. ఈ గోడౌన్‌లో యూపీ, రాజస్థాన్, బిహార్‌కు చెందిన కార్మికులు పనిచేస్తున్నారు. గోడౌన్ బయట ఏర్పాటు చేసిన సిలిండర్ల నుంచి పైప్‌లైన్ ద్వారా వచ్చే గ్యాస్‌తో పెద్ద పెద్ద బట్టీల్లో వివిధ రకాల స్వీట్లు, తినుబండారాలను తయారు చేస్తుంటారు. గురువారం అనూ హ్యంగా గ్యాస్ పైప్‌లైన్ పగిలిపోయి మం టలు చెలరేగాయి. మంటలు అంటుకోవడంతో అందులో పనిచేస్తున్న 15 మందికి గాయాలయ్యాయి. వారు ధరించిన దుస్తులతో పాటు కాళ్లు, చేతులు, ముఖం ఇతర భాగాలు కాలిపోయాయి. వెంటనే మిగతా సిబ్బంది బయటకు పరుగులు తీసి గ్యాస్ సరఫరాను నిలిపివేయడంతో మంటలు కొంతమేర తగ్గాయి. అనంతరం నీళ్లు చల్లడంతో మంటలు అదుపులోకి వచ్చాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పాటు 108 అంబులెన్సులను రప్పించి క్షతగాత్రులను శంషాబాద్‌లోని ట్రైడెంట్ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో తీవ్ర గాయాలైన 12 మందిని మెరుగైన చికిత్స కోసం కంచన్‌బాగ్‌లోని అపోలో ఆస్పత్రికి తలించారు. అందులో ఒకరికి 80 శాతం, ఇద్దరికి 60 శాతంపైగా, ఇద్దరికి 50 శాతం కంటే ఎక్కువగా శరీరం కాలిపోయింది. ఈ ఐదుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది. శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



యదార్థవాది, నారా యణపేట, 14 డిసెం బర్: జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అధికా రులు, ఉద్యోగులు, సిబ్బంది ఎవరైనా పనులు చేయడానికి డబ్బులు అడిగితే ఇవ్వరాదని నారా యణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచిం చారు. ప్రజలకు పని చేసేందుకే ప్రభుత్వ అధికారులు ఉన్నారని, కార్యాలయాల్లో ఎవరికి నయా పైసా కూడా ఇవ్వరాదని కలెక్టర్ జిల్లా ప్రజలకు సూచించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.. అవినీతికి తావు ఇవ్వొద్దని, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజలు పారదర్శకమైన సేవలను పొందాలని ఆయన పేర్కొన్నారు. ఇటీవల నారాయణపేట లోని మున్సిపల్ కార్యాలయం, తహాసిల్దార్, రిజిస్ట్రార్ కార్యాల యాలలో పాటు లేఅవుట్ అప్రూవల్ కోసం వెళ్ళిన వారి నుంచి ఆయా కార్యాలయాల్లో అధికారులు, ఉద్యోగులతో పాటు జిల్లా అధికారులు సైతం డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఒకవేళ ఆయా కార్యాలయాల్లో పనిచేసే వారు ప్రజల నుంచి డబ్బులు తీసుకున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులు, ఉద్యోగులతో తమ పనులు చేసుకోవాలన్నారు. పనులు చేసేందుకు ఎవరైనా అధికారులు, ఉద్యోగులు డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా కలెక్టరేట్ కు వచ్చి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ జిల్లా ప్రజలను కోరారు.

## దొర నివాసం నుంచి దళితుడి అధికార నివాసం వరకు...

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్:** తెలంగాణ ముఖ్యమంత్రి నివాసంగా ఉన్న ప్రగతి భవన్.. వారం క్రితం వరకు అది ఒక శత్రు దుర్భేద్యమైన గడి. కనీసం ఆ భవన్ ముంద సామాన్యుడు నిలబడే పరిస్థితి కూడా ఉండేది కాదు. ఇక అనుమతి లేకుంటే ప్రజాప్రతినిధులకే లోనికి అడుగు పెట్టె అవకాశం ఉండేది కాదు. ఇక సామాన్యుడికి ఈ భవన్ ఎలా ఉంటుందో కూడా తెలియదు. అలా అని ఇది సొంత డబ్బుతు నిర్మించుకున్న భవనం అంతకన్నా కాదు. తెలంగాణ ప్రజల సొమ్ముతో కట్టిందే. కానీ, కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో దీనిని ఒక గడీగా మార్చేశారు. తన సొంత ఇల్లులా.. తాను కష్టపడి సంపాదించిన డబ్బుతో కట్టుకున్నట్లుగా వ్యవహరించారు.దాదాపు బీఆర్ఎస్ పాలనంతా ఇలాగే సాదింది. కానీ ప్రజలు తమ ఓటుతో ఇచ్చిన తీర్పుతో తెలంగాణలో పాలకుల మారిపోయారు. బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి డిసెంబర్ 7న ప్రమాణస్వీకారం చేశారు. అదేరోజు మధ్యాహ్నం ప్రగతిభవన్ కంచె బద్ధలు కొట్టించారు. ప్రగతి భవన్ పేరును మహాత్మ జ్యోతిబాపూలే ప్రజాభవన్‌గా మార్చేశారు.ఇక డిసెంబర్ 8న ప్రజాభవన్‌లో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఇందులో సీఎం రేవంత్ స్వయంగా పాల్గొన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు రాష్ట్రం నలుమూలల నుంచి తండోపతండాలుగా ప్రజలు తరలివచ్చారు. సీఎం రేవంత్‌కు సమస్యలపై అర్జీలు ఇచ్చారు. ఇదే సమయంలో దాదాపు పదేళ్ల తర్వాత ప్రజాభవన్ చూసే అవకావం రావడంతో మురిపిసోయారు.ఇన్నాళ్లూ దొర నివాసంగా ఉన్న ప్రజాభవన్(ప్రగతిభవన్) ఇప్పుడు దళితుడికి అధికారిక నివాసంగా మారింది. ప్రగతి భవన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు కేటాయిస్తూ ప్రభుత్వం డిసెంబర్ 13న ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌లో ఉంటారని అందరూ భావించారు. కానీ, ఆయన ఇక్కడ ఉండేందుకు విముఖత చూపారు. దీంతో అధికారులు ఆ భవనాన్ని డిప్యూటీ సీఎంకు కేటాయించారు. సీఎం కోసం మరో భవనం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. దొత్తంగా 9 ఏళ్లు దొర గడీగా ఉన్న ప్రజాభవన్ ఇప్పుడు దళితుడైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా మారింది.

## ప్రతి పంటకు.. ప్రతి ఎకరాకు పంట నష్ట పరిహారం తక్షణమే చెల్లించాలి

### దేవినేని ఉమామహేశ్వరరావు



**యదార్థవాది, విజయవాడ, 14 డిసెంబర్ :** జి కొండూరు మండలం కవులూరు లో తుఫానుకు దెబ్బతిన్న పొలాలను రైతులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు. నాలుగేళ్లుగా కాలువలు, డ్రైన్లలో పూడిక తీయక నీరు బయటికి వెళ్ళక భారీగా నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పై ఉమా ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఉమా మాట్లాడుతూ రైతులు ఆర్ బి కే ల చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు అవి రైతు బోగస్ కేంద్రాలు. మేము కొనుగోలు చేయం మిల్లర్ల వద్దకు వెళ్ళమని చేతులు దులుపుకుంటున్నారు. ప్రకృతి విపత్తు వల్ల కొంత నష్టం జరిగితే వైసిపి ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యం వల్ల భారీ నష్టం జరిగింది. తాడేపల్లి కొంపలోంచి ముఖ్యమంత్రి బయటకు వచ్చి దెబ్బతిన్న పొలాల్లో తిరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి జువ్వా రాంబాబు, తాడికొండ భాస్కరరావు తనికెళ్ళ సంపత్, నూతక్కి సునీల్, మన్నం వెంకట్రావు, సుఖవాసి శ్రీహరి, పటాపంచల నరసింహారావు, పూర్ణయ్య, ఆంజనేయులు, బుచ్చిబాబు, గాంధీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆగిపోయి లబ్ధిదారులకు చెందవలసిన కళ్యాణ లక్ష్మి ఇతర చెక్కులను త్వరలోనే అందజేయాలని మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గ స్థానిక మున్సిపల్ కార్యాలయం సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజక వర్గంలోని మండలాల ఎమ్మార్వోలకు మంత్రిగా నేను అందుబాటులో ఉన్న లేకున్నా చెక్కులు ఆపవద్దని సూచించిన విధంగా గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత 24 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలేని అనిత వైస్ చైర్మన్ కొంకటి నళినీ దేవి చిత్తారి పద్మ భూక్య సరోజన దొడ్డి శ్రీనివాస్ బొజ్జ హరీష్ మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న కోఆప్షన్ సభ్యులు యండి ఆయూబ్ కోమటి సత్యనారాయణ పున్న సది గడిపె మల్లేశం రాజయ్య గిర్దవర్ కృష్ణ ఆర్ ఐ మొహమ్మద్ కరీం లబ్ధిదారులు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 17న ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలు



### వరంగల్ బిషప్ ఉడుముల బాల

**యదార్థవాది, హనుమకొండ,14 డిసెంబర్:** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 17న 11వ త్రీ నగర ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు వరంగల్ బిషప్ ఉడుముల బాల తెలిపారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వరంగల్ బిషప్ ఉడుముల బాల పాల్గొని మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా త్రీ నగర ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలను దిగ్విజయంగా జరుపుకున్నామని, ఈ సంవత్సరం 11వ త్రీ నగర ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. వేడుకల ముఖ్య ఉద్దేశం ఏమనగా సంఘాలకు అతీతంగా అందరు క్రైస్తవులు ఒకచోట చేరి ఈ లోకానికి పాపుల రక్షణార్థమై జన్మించిన యేసును ఆరాధించుట అని, దేవుని స్తుతించి కృతజ్ఞతలు తెలుపుతూ కీర్తించుట, ఒకే హృదయంతో ఒకే రీతిగా దేవుని స్తుతించి ఆరాధించుట కొరకు, అదేవిధంగా క్రీస్తు జయంతి పండుగను కొనియాడుతూ ఆ పండుగ ఆనందాన్ని పంచుకొనుట కొరకు ఈ పండుగ ఉద్దేశింపబడినదని తెలిపారు. ఈ నెల 17న కాజీపేట ఫాతిమా నగర్ లోని పునీత ఆంథోనీ వారి కళా పుణ్యక్షేత్రంలో ఐక్య మెగా క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ, కాజీపేట లో ఉన్న అన్ని క్రైస్తవ సంఘాల బిషప్స్, పాస్టర్లు, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొని ప్రార్థిస్తారని ఉడుముల బాల తెలిపారు. ఈ వేడుకలను పురస్కరించుకొని పాటల పోటీలు, కొరియోగ్రఫీ, క్విజ్, షార్ట్ స్పీ తదితర పోటీలను నిర్వహించడం జరిగినదని, 17న జరిగే క్రిస్మస్ వేడుకల్లో పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని తెలిపారు. వేడుకల్లో పాటలు, నృత్యాలు, అతిధుల సందేశాలు ఉంటాయని ఆయన తెలిపారు. 17న జరిగే వేడుకల్లో త్రీ నగర క్రైస్తవ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని దేవుని ఆరాధించి ఆశీర్వాదాలు పొందాలని ఆహ్వానించారు. సమావేశంలో బిషప్ డానియల్ కళ్యాణపు, బిషప్ మార్కండేయ, బిషప్ జాన్ మార్క్, ఫాదర్ జి కమల్, ఫాదర్ అను కిరణ్, పాస్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నళినికి న్యాయం చేయండి

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** డీఎస్పీ నళిని... దోమకొండ నళిని... ఈమె చాలా మందికి గుర్తుండే ఉంటుంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తన పదవిని వదిలేశారు నళిని. 12 ఏళ్ల క్రితం పదవికి రాజీనామా చేసి వెళ్లిపోయారు. మళ్లీ ఇన్నేళ్లకు ఆమె పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ పడిపోయింది... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో... నళినిని గుర్తుచేసుకుంటున్నారు చాలా మంది. సోషల్ మీడియా ఆ పేరు బాగా వినిపిస్తోంది. ఆమెను మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవచ్చు కదా అంటూ... సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తులు చేస్తున్నారు. అసలు నళిని ఎందుకు రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆమె ఎందుకు పదవిని త్యాగం చేశారు. 2012లో తన డీఎస్పీ పదవికి రాజీనామా చేశారు నళిని. అది తెలంగాణ ఉద్యమకాలం. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్య మిస్తున్న వారిపై లాఠీలు ఝుళించలేనంటూ... ఆమె ఉద్యోగానికి రాజీనామా చేశారు. తెలంగాణ ఏర్పడ్డాకే మళ్లీ ఉద్యోగం చేస్తా అంటూ.. డీఎస్పీ స్థాయి పదవిని వదిలేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్ష చేసి కేంద్రానికి తెలంగాణ ప్రజల ఆకాంక్షను బలంగా చాటారు. ఉద్యమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత కూడా... నళిని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అయినా... నళినిని మళ్లీ ఉద్యోగంలోకి తీసుకోవాలని విజ్ఞప్తులు వెల్లువెత్తుఉన్నాయి. కొందరు జర్నలిస్టులు వాయిస్ కావాలి అని అడుగుతున్నారు... నేను దీనికి సుముఖంగా లేను. ఎందుకంటే నేను ప్రస్తుతం ప్రశాంత జీవితం గడుపుతున్నాను. అందుకే ఇలా ప్రకటన చేయాల్సి వచ్చింది.ప్రస్తుతం నేను ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ యజ్ఞ బ్రహ్మగా వేద ప్రచారకురాలిగా, ఆర్ష కవయిత్రిగా తపోమయ జీవనం గడుపుతు న్నాను. పూర్తి సాత్వికంగా మారాను. ఉద్యమ సమయంలో అంటే డిసెంబర్ 4, 2011న నన్ను సస్పెండ్ చేశారు. నాది దేశద్రోహం అన్నారు. చాలా బాధేసింది. సుష్మా స్వరాజ్ ఒక్కరే దాన్ని ఖండించారు. ఢిల్లీలో దీక్ష, తెలంగాణలో యాత్ర, పరకాల ఉపఎన్నికలో పోటీ, బీజేపీ సభ్యత్వం తీసుకోవడం ఇవన్నీ ఉద్యమంలో భాగంగానే చేశాను. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా నేను ఎవరినీ కలవలేదు. ఎపుడూ నా కోసం నేను ఏమీ అడగలేదు. నా రాజీనామాను విత్‌డ్రా చేసుకుంటున్నట్లు వినతి పత్రం ఎన్నడూ ఇవ్వలేదు. అలాంటప్పుడు ఇలా నేను సడెన్‌గా వార్తల్లోకి ఎలా వచ్చాను? ఇంతమందికి నా కాంటాక్ట్ నంబర్ ఎలా తెలిసింది? అనేది ఆశ్చర్యంగా ఉంది.ఏది ఏమైనా ఇప్పుడు కూడా నాకు యాచించడం ఇష్టం లేదు. ఇక టెక్నికల్ విషయాలకు వచ్చినట్లైతే, పోలీస్ సర్వీస్ రూల్స్ నా నియామకాన్ని ఒప్పుకోవు. ఎవరైనా హైకోర్టులో పిల్ వేస్తే నా నియామకం రద్దు అవచ్చు కూడా. కొరివితో తల గోక్కున్నట్లు అవుతుంది. గతంలో ముఖ్య మంత్రి రోశయ్య ఇచ్చారు కదా అని వెళితే ఏం జరిగిందో.. 18 నెలలు ఎంత ఇబ్బంది పడ్డానో నాకు ఇంకా గుర్తుంది. అందుకే నేను ఉద్యోగం అడగను. కానీ బతికి ఉన్నంత వరకు ఏదో రకంగా ప్రజాసేవ చేస్తూనే ఉంటాను.త్యాగి నుంచి యోగినీ అయ్యి పతాంజలి సంస్థ ద్వారా ఆయుర్వేదము, యోగాను ప్రచారం చేశాను. రోగిని కూడా అయ్యి కోలుకున్నా. ఇప్పుడు తపస్వినై, నిత్యాగ్నిహోత్రినయ్యి సనాతన ధర్మ మూలాధారమైన వేదం, యజ్ఞమును ప్రచారం చేస్తున్నా. ఇదే మార్గంలో ముందుకు వెళ్లాలని భావిస్తున్నాను. ఆనాడు నాలో పొంగింది దేశభక్తి అయితే ఇప్పుడు నాలో దైవభక్తి ఉంది. ప్రస్తుతం నాలో క్షాత్రత్వం పోయి బ్రాహ్మణత్వం ప్రవేశించింది. అడగందే అమ్మైనా అన్నం పెట్టదు కదా... అలాగే ఆకలి వేయనిదే ఎవరు కూడా అన్నం కావాలి అని అడగరు

## భద్రతా వైఫల్యాలు ఎందుకు..

**యదార్థవాది, న్యూఢిల్లీ, 14 డిసెంబర్ :** లోక్‌సభ లోపలకి ఇద్దరు ఆగంతకులు చోరబడడం.. వారిని పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. అయితే పార్లమెంట్‌కే భద్రత లేకపోవడంపై నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. వరల్డ్‌కప్ ఫైనల్‌లోనూ ఇలానే సెక్యూరిటీ బ్రీచ్ జరిగిందని గుర్తు చేస్తున్నారు.బిల్డప్ ఇచ్చుకోవడం తప్పు కాదు.. నిజానికి బిల్డప్‌లు ఇచ్చి ఎవరిని వారు ఎలివేట్ చేసుకోవాలి. అయితే బిల్డప్‌లు ఎక్కువ బిజినెస్ తక్కువ ఉంటే మాత్రం అందరూ నవ్వుతారు. ఎగతాళి చేస్తారు. విమర్శలు గుప్పిస్తారు. ఫైర్ అవుతారు. దేశ భద్రతాకు సంబంధించిన విషయంలో జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే ఎంతటివారినైనా సామాన్యులు ఏకిపారేస్తారు. ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి పార్లమెంట్ భవనంపై దాడి అంటే యావత్ దేశంపై దాడి జరిగినట్లే. అక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించడమంటే దేశం ప్రజల భద్రత పట్ల అలసత్వం వహించినట్లే అంటున్నారు నెటిజన్లు. లోక్‌సభ లోపల ఇద్దరు.. పార్లమెంట్ ఆవరణలో మరో ఇద్దరు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభ లోపల స్మోక్ స్టిక్‌లు పట్టుకోని కర్ణాటకు చెందిన మనోరంజన్, సాగర్ శర్మ హల్‌చల్ చేయడం తీవ్ర చర్చనీయాంశమవగా.. పార్లమెంట్ సెక్యూరిటీని ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు.నవంబర్ 19న జరిగిన వరల్డ్‌కప్ ఫైనల్లోనూ సెక్యూరిటీ ఉల్లంఘన జరగడం బీసీసీఐ పరువు పోయేలా చేసింది. ప్రధాని మోదీ కూడా వచ్చిన ఈ మ్యాచ్‌లో భద్రతా లోపం ఉందన్న విమర్శలు వినిపించాయి. మ్యాచ్ జరుగుతుంటే ఓ వ్యక్తి స్టేడియంలోకి దూసుకురావడం కలకలం రేపింది. 13.3 ఓవర్లలో ఇండియా 93/3 వద్ద బ్యాటింగ్ చేస్తోంది. క్రీజులో కోహ్లీ, రాహుల్ ఉన్నారు. సడన్‌గా ఓ వ్యక్తి గ్రౌండ్‌లోకి దూసుకొచ్చాడు. వైట్ టీ షర్ట్‌తో పాటు ఓ ఫ్లాగ్ పట్టుకోని గ్రౌండ్‌లోకి వచ్చాడు. వచ్చి రావడమే కోహ్లీ దగ్గరకు వెళ్లాడు. ఏం జరుగుతుందో ఎవరికి అర్థంకాలేదు. వెంటనే సెక్యూరిటీ సిబ్బంది గ్రౌండ్‌లోకి వచ్చినా ఆ సంబంధిత వ్యక్తి మాత్రం కోహ్లీ భుజంపై చేయి వేశాడు. ఈ లోపే సిబ్బంది వచ్చి అతడిని పట్టుకుపోయారు. దుండుగుడు ఇలా సడన్ ఎంట్రీ ఇవ్వడంతో మ్యాచ్ కొద్ది సేపు ఆగింది. కాసేపటికి రెజ్యూమ్ అయ్యింది. తర్వాత ఆ వ్యక్తిని అహ్మదాబాద్‌లోని చంద్‌ఖేడా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అతడిని ఆస్ట్రేలియాకు చెందిన జాన్‌గా గుర్తించాడు. విరాట్ కోహ్లీని కలవడానికి ఫీల్డ్‌లోకి ఎంట్రీ ఇచ్చానని.. తాను పాలస్తీనాకు మద్దతు ఇస్తున్నానని చెప్పాడు.



**యదార్థవాది, సిద్దిపేట14 డిసెంబర్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని జిల్లా విద్యా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తిమ్మాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా వస్తువులు స్కూల్ బ్యాగులు ఆయన చెతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ సేవలో ప్రత్యేకించి విద్యార్థుల సర్వతోము ఖాభివృద్ధికి ఎర్త్ ఫౌండేషన్ యొక్క సామాజిక మానవతా కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చాలా బాగా ఉన్నాయని ప్రశంసించారు. విద్యార్థులు చక్కటి విద్యాబుద్ధులు నేర్చుకోవాలని చూచించారు. ఉత్తమ పౌరులుగా ఎదిగి భావి జీవితాన్ని బంగారమయం చేసుకోవాలని అభిలాషించారు అనంతరము అక్బర్ పేట భూంపల్లి మండలం లోని పిఎస్ నగరము పిఎస్ తాళ్లపల్లి పోతారెడ్డిపేట లోని రెండు ప్రాథమిక పాఠశాలలను పిఎస్ ఎనుగుర్తిని అనంతరం దుబ్బాక మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు రగోతంపల్లి గోసాన్ పల్లి అచ్చుమాయపల్లి కమ్మరపల్లి ప్రాథమిక పాఠశాలలు టేకుల తాండ శిలాజినగర్ హబ్సిపూర్ లను సందర్శించి ఉపాధ్యాయులు బోధన విధానాన్ని పరిశీలించారు. బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వినియోగించాలని సూచించారు. ఉపాధ్యాయులు సిలబస్ కనుగొనంగా ఎఫ్ ఎల్ ఎన్ డైరీలు ఉన్నతి డైరీలు రాసి మంచి బోధన చేయాలని ఆదేశించారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి 28 రోజుల హుండీల లెక్కింపు



**యదార్థవాది, శ్రీశైలం, 14 డిసెంబర్:** ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వాముల వారి శ్రీశైల దేవస్థానంలో జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.6,14,22,180 /- నగదు రాబడిగా లభించింది. ఇందులో ఆలయ హుండీల ద్వారా రూ.5,99,46,630/-లు మరియు అన్నప్రసాద వితరణ హుండీ 30,14,75,550/- 6,14,22,180/-. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో 15 నుండి12వరకు సమర్పించడం జరిగింది. అదేవిధంగా అన్నదానం హుండీ రాబడి ఈ సంవత్సరం ఏప్రిల్ 26వ తేదీ నుంచి సమర్పించడం అలాగే ఈ హుండీలో 403 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 10 కేజీల 160 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 1118- యుఎస్ఏ డాలర్లు 130, యూఏఈ దిర్హమ్స్, 100 యూకే ఫౌండ్స్, 40 - ఆస్ట్రేలియా డాలర్లు, 22 మలేషియా రింగిట్స్, 20 కెనడా డాలర్లు, 19 సింగపూర్ డాలర్లు, 10 ఈరోస్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.

## బీజేఎల్పీ నేత ఎవరు...

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్:** అసెంబ్లీ సమావేశాల వేళ.. సభలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ నాయకత్వం వహిస్తుండగా, ఃఖీఒఖ నేతగా కేసీఆర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే, ఇప్పటి వరకూ బీజేపీ శాసనసభ పక్ష నేత ఎంపికపై మాత్రం క్లారిటీ రాలేదు. ఃఏఖఒఖ నేత కోసం.. కమలంలో కసరత్తు కొనసాగుతునే ఉంది. బీజేపీ శాసన సభాపక్ష నేత పదవి కోసం? ప్రధానంగా ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు.అసెంబ్లీ సమావేశాల్లో కేవలం సాంప్రదాయ బద్ధంగానే సమావేశాల్లో పాల్గొనేందుకు సిద్ధం అవుతుంది భారతీయ జనతా పార్టీ. ప్రొటెం స్పీకర్‌గా ఎంఐఎం శాసనసభ్యుడు అక్బరుద్దీన్ ఒవైసీ ఉండటంతో ప్రమాణం స్వీకరణానికి సైతం దూరంగా ఉన్నారు బీజేపీ నుంచి కొత్తగా ఎన్నికైన శాసన సభ్యులు. కొత్త స్పీకర్ ఎన్నిక అవ్వగానే ప్రమాణ స్వీకారం చేయాలని భావిస్తున్నారు. అటు బీజేపీ పక్ష నేత ఎన్నిక విషయం లోనూ బీజేపీ నాయకత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ నుండి మొత్తం 8 మంది ఎమ్మెల్యేలు గెలుపొందారు. అందులో ఆరుగురు సభ్యులు కొత్త వారు కాగా, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాత్రమే గతంలో శాసనసభ్యులుగా అనుభవం ఉంది. పలు మార్లు గెలిచారు కాబట్టి ఈ ఇద్దరిలో ఒకరికి పక్ష నేతగా అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం. ఢిల్లీ నుండి బీజేపీ జాతీయ నాయకత్వం వచ్చిన తరువాతే పలు అంశాల పై చర్చించి తదుపరి సమావేశాల్లో పూర్తి స్థాయిలో గళం విప్పనున్నట్లు తెలుస్తోంది.

## ఆటో ఢీకొనీ 18 నెలల బాలుడి మృతి

**యదార్థవాది, పరిటాల, 14 డిసెంబర్:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలలో ఆదివారం తీవ్ర విషాదం నెలకొంది. ఇంటి బయట ఆడుకుంటున్న బాలుడిని మినరల్ వాటర్ సరఫరా చేసే ఆటో ఢీకొనగా బాలుడు మృతి చెందాడు. మృతి చెందిన బాలుడు నందిగామకు ఆరో వార్డుకు చెందిన వలంటీర్ నేహా కుమారుడిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



యదార్థవాది, విజయవాడ, 14 డిసెంబర్ : కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో జోన్ల వారీగా నియమించిన ఐఏఎస్ అధికారులు (రోల్ అబ్జర్వర్స్) ఎన్నికల సంఘం విధుల్ని విధిగా పాటించడం లేదని, వారు తమ విధులు సక్రమంగా నిర్వహించేలా ఏపీ ఎన్నికల కమిషనర్ కు టీడీపీనేతలు ఫిర్యాదు చేసారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో పాత ఇంటి డోర్ నెంబర్లతోనే ఓటర్ జాబితా ఇచ్చారని, జనవరి 5 న ఇచ్చే కొత్త జాబితాలో కొత్త ఇంటినంబర్ల ప్రకారమే ఓటర్ల వివరాలు ఉండేలా చూడాలని కోరారు. ఓటర్ల జాబితాలోని పొరపాట్లు.. రాష్ట్రంలోని అధికారులు చేస్తున్నతప్పులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈసీకి నేతలు విజ్ఞప్తి చేసారు.

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాలు, సూచనలను కూడా ఖాతరు చేయకుండా వైసీపీ నేతల ఆదేశాలే పరమావధిగా పనిచేస్తున్న అధికారులు, కొందరు కలెక్టర్లపై కఠినచర్యలు తీసుకోవాలని ఏపీ ఎన్నికల ప్రధానాధికారిని కోరారు.

## ఓయూలో విద్యార్థుల ఆందోళన.. ఉద్రిక్తత

యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ : గురవారం నాడు ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు అందోళనకుదిగడంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పాడింది. యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఓయూ లైబ్రరీ నుండి పరిపాలన భవనం వద్దకు ర్యాలీగా వచ్చారు. పరిపాలన భవనంకు ఉన్న ముళ్ళ కంచెలు తొలగించాలని విద్యార్థుల డిమాండ్ చేసారు. ఇకనైనా ఓయూ వీసీ నియంతృత్వ పాలన విడాలని డిమాండ్ చేసారు. పరిపాలన భవన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసారు.

## రేవంత్ రెడ్డి ఫార్మసిటీ ప్రకటన

### స్పందించిన మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి

యదార్థవాది, రంగారెడ్డి, 14 డిసెంబర్ : ఫార్మాసిటీ భూములతో కాంగ్రెస్ పార్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ఫార్మాసిటీ ని రద్దుచేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేసి ఆభూములను రైతులకు తిరిగిఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టారు. అదేవిధంగా ఫార్మాసిటీ ని రద్దుచేస్తున్నట్లు ప్రకటించి అక్కడ శాటిలైట్ టౌన్షిప్ లను ఏర్పాటు చేస్తామని మాట మార్చారు. అక్కడ టౌన్షిప్ ల ఏర్పాటు అనేది రియల్ ఎస్టేట్ వ్యాపారం కాకుంటే ఇంకేంటని ప్రశ్నించారు. ఫార్మాసిటీ ఏర్పాటు ప్రతిపాదనే గతంలో కాంగ్రెస్ తీసుకు రావడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రపంచం మెచ్చే గ్రీన్ ఫార్మాసిటీ ని, ఫార్మా యూనివర్సిటీ ని, టౌన్ షిప్ లను ఏర్పాటుచేస్తామంటే వ్యతిరేకించిన వారు వ్యాపారం అధికారంలోకి వచ్చి అక్కడ టౌన్షిప్ ల ఏర్పాటు చేస్తామనడం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం తగదని అన్నారు. రైతులకు భూములు తిరిగి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా రైతులకు భూములు ఇచ్చేయలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీటీడీ నిధులపై కన్నేసిన జగన్ ప్రభుత్వం

యదార్థవాది, న్యూఢిల్లీ, 14 డిసెంబర్ : టీటీడీ ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మిక క్షేత్రమని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. హిందువుల ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి అని.. భక్తుల కానుకలతో నడిచే ఏకైక దేవస్థానం టీటీడీ అని చెప్పుకొచ్చారు. రూపాయి కూడా ప్రభుత్వం నుంచి టీటీడీ ఖజానాకు రాదన్నారు. గత కొన్ని ఏళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ నిధులపై కన్నేసిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానా ఖాళీ అయిందని.. అందుకు జగన్మోహన్ రెడ్డి కన్ను టీటీడీ ఖజానాపై పడిందన్నారు. టీటీడీ నిధులను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచిది కాదని భారతీయ జనతా పార్టీ హెచ్చరిస్తుందన్నారు.శ్రీవారి భక్తులను కలుపుకొని అనేక ఏళ్ళ నుంచి పోరాటం చేస్తున్నామన్నారు. తిరుపతిలో శానిటేషన్ పేరిట 100 కోట్ల రూపాయలు టీటీడీ నిధులు ఖర్చు పెట్టే ప్రయత్నం చేస్తుందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం టీటీడీ నిధులు వినియోగిస్తున్నారన్నారు. ఇది చైర్మన్ కరుణాకర్ రెడ్డి కుమారుడుని ఎమ్మెల్యేగా గెలిపించుకునేందుకు తిరుపతికి టీడీపీ నిధులు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ అయిన తర్వాత మూడు నెలల్లో రూ.200 కోట్ల పైన నిధులను ఖర్చు చేశారన్నారు.

## గ్రామీణాభివృద్ధి మహిళా సంక్షేమ శాఖ మంత్రిగా సీతక్క పదవీ బాధ్యతలు

(మొదటి పేజీ తరువాయి భాగం)

మధ్య బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవీ స్వీకార కార్యక్రమానికి మంత్రి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిని ఎమ్మెల్యేలు నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి లతోపాటు పలువురు ఎమ్మెల్యేలు పంచాయితీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమీషనర్ హనుమంత రావు, కార్యదర్శి స్మితా సబర్వాల్ వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

అప్రజాస్వామిక, నియంత పాలనకు వ్యతిరేఖంగా ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పును అపహాస్యం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను సవాలు చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ ను ప్రజలే తరిమి కొడుతారని కాంగ్రెస్ నాయకుడు, మాజీ డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి ఒక ప్రకటన లో హెచ్చరించారు. తెలంగాణలో మత చిచ్చు పెట్టడానికే అన్నట్లు పదే పదే పరమతద్వేషాన్ని చిమ్ముతూ దేశవ్యాప్తంగా చికొట్టబడ్డ వ్యక్తి రాజా సింగ్ కు బుద్ధి రావడం లేదని మండిపడ్డారు.తాజాగా కాంగ్రెస్ నూతన ప్రభుత్వం కూల్చు తమంటూ మాట్లాడడం పై బీజేపీ రాజకీయాలు ఎంటో అర్థము అవుతున్న యన్నారు.వీరి దుర్మార్గపు కుట్రను తెలంగాణ ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.కేసీఆర్, మోదీ ల దుర్మార్గ పాలన లో తెలంగాణ ప్రజలు పదేళ్లుగా పడరాని బాధలు పడ్డార న్నారు. కల్వకుంట్ల కుటుంబం ఆంధ్ర పెట్టుబడి దారుల కొమ్ము కాచి ఆరు లక్షల కోట్లు అప్పు చేసి అందులో సగం దోచుకున్నదని ఆరోపించారు. కేసీఆర్,అతని కుటుంబం,వారి మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు, అధికారం కోల్పోగానే, అహంకారంతో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రయత్నం చేస్తామని ప్రకటనలు చేయడం ప్రజలు ఇచ్చిన తీర్పును సవాల్ చేయడమేనన్నారు. బీ అర్ యస్, బిజెపి, MIM లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ఏ ప్రయత్నం అయినా అశేష తెలంగాణ ప్రజలు, ప్రజాస్వామిక వాదులుతిప్పికొడతారన్నారు.మరొక సారి



1984 లో నాదెండ్లను గద్దె దించినట్లు, దించడముతో పాటు తెలంగాణ ప్రజల కోపాగ్ని లో మాడి కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. ఇపుడిపుడే ప్రజాస్వామిక పాలన వైపు అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వం లో కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వ దుర్మార్గాల ను, వాటికి బాధ్యులైన వారిని చట్టబద్ధంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ను ప్రజలే కాపాడుకుంటరని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రమాదవశాత్తు గెడ్డలో దిగి విద్యార్థి మృతి

యదార్థవాది, డుంబ్రిగుడ, 14 డిసెంబర్ : మండల కేంద్రం డుంబ్రిగుడలోని బొడబొడ గెడ్డలో దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయి విద్యార్థి మృతి చెందిన విషాదకర సంఘటన దీనికి సంబంధించి వివరాలు డుంబ్రిగుడ గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఆరో తగరతిలో విద్యనభ్యసిస్తున్న బురిడీ సంతోష్(12) అనే విద్యార్థి గెడ్డలో దిగి మృతి చెందారు. బాధిత విద్యార్థి బట్టలు ఉతుకుకోవడానికి స్నేహితులతో కలిసి వెళ్లారు గెడ్డలో లోతు ఉన్నట్లు గ్రహించని విద్యార్థి దిగి మునిగిపోయి మృతి చెందారు. స్మశాన వాటిక సమీపంలోని బొడబొడ గెడ్డలో బుధవారం ఉదయం స్థానికులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లగా, గెడ్డలో శవమై తేలిన బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పంచాయతీ సిబ్బందికి పోలీసులకు సమాచారాన్ని అందించారు.

పంచాయతీ సిబ్బంది, పోలీసులు గెడ్డలో తేలియాడి ఉన్న బాధిత విద్యార్థి మృతదేహాన్ని వడ్డుకు చేర్చారు. అనంతరం విద్యార్థి మృతదేహంతో న్యాయం చేయాలని బాధిత కుటుంబీకులు పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టారు. పోలీసులు, సంబంధితశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధిత విద్యార్థి కుటుంబీకులకు సర్దిచెప్పి పోలీసుల సాయంతో మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.

## కాంగ్రెస్‌లో నామినేషన్ పోస్టులకు పోటీ

యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ : రాష్ట్రంలో కొత్త సర్కార్ కొలువు దీరింది.. పదేళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు ఇక నామినేటెడ్ పోస్టుల కోసం పరుగులు మొదలు పెట్టారు. గత బీఆర్ఎస్ సర్కార్‌లో కార్పొరేషన్ చైర్మన్లుగా అత్యధికంగా ఓరుగల్లు వాసులు దక్కించుకోగా, ఇదే తరహాలో రేవంత్ రెడ్డి సర్కార్ లోనూ వరంగల్‌కు ప్రాధాన్యత ఉంటుందని ఆరాటపడుతున్నారు. లోకల్ ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు, రాష్ట్రస్థాయిలో తమకున్న పరిచాయాలతో ఆశావాహులు తెగ పావులు కదుపుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఓరుగల్లుకు ఎప్పుడూ ప్రత్యేక స్థానమే.. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకూ ఇదే సీన్ కొనసాగుతూ వస్తోంది. ఉద్యమాల నుంచి రాజకీయాల వరకూ ఇక్కడ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీ రోల్ గా మారుతున్నారు. తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. మొన్నటి సాధారణ ఎన్నికల్లోనూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రత్యేక మార్క్ సాధించింది.. 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు 10 స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కైవసం చేసుకున్నారు.రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో ఇద్దరు మహిళా మంత్రులు ఉంటే ఆ ఇద్దరు ఓరుగల్లు ఆడబిడ్డలే కావడం విశేషం. వారికి కీలకమైన శాఖలు దక్కాయి. ఇదే తరహా కార్పొరేషన్ చైర్మన్ పోస్టులు దక్కుతాయని వరంగల్ కు చెందిన కాంగ్రెస్ లీడర్లు తెగ ఆరాటడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో టికెట్ దక్కని నేతలు, పోటీ చేసిన అభ్యర్థుల గెలుపులో కీలకంగా వ్యవహరించిన నేతలు, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఒక్క ఛాన్స్ అంటున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న లీడర్లు ఇప్పుడు తమ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక పదవుల కోసం పరుగులు పెడుడుతున్నారు. రాష్ట్ర వికలాంగుల చైర్మన్ గా కే.యూ విద్యార్థి నేత వాసుదేవ రెడ్డి బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్‌గా డాక్టర్ తాడికొండ రాజయ్య, హస్తకలల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బొల్లం సంపత్ కుమార్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వి. ప్రకాశ్ రావు, రాష్ట్ర రైతు రుణ విముక్తి కార్పోరేషన్ చైర్మన్ గా నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మెట్టు శ్రీనివాస్, ఆర్టీసీ చైర్మన్ గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్య - సంక్షేమ, మౌలికవసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా రావుల శ్రీధర్‌రెడ్డి కొనసాగారు.వీరందరి పదవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసింది.. కేబినెట్ హోదా కలిగిన పదవుల తో పాటు కుడా చైర్మన్, జిల్లా స్థాయి కార్పోరేషన్లు,మార్కెట్ కమిటీలు, దేవాలయాల కమిటీలు అనేక ఉన్నాయి. రాష్ట్ర స్థాయి కేబినెట్ హోదా కలిపి కార్పోరేషన్ చైర్మన్ పదవుల కోసం ఇప్పుడు కాంగ్రెస్ లీడర్లు అనేక మంది పోటీ పడుతున్నారు.. వివిధ సమీకరణలతో ఒక్క ఛాన్స్ అంటున్నారు.

పార్టీకోసం శ్రమించిన వారు వేట ముమ్మరం చేశారు. సీనియర్ నాయకుడు ఇ. శ్రీనివాస్, బట్టి శ్రీనివాస్, అజీజ్ ఖాన్, ఇనగాల వెంకట్రామిరెడ్డి, నిమిడీల్ల శ్రీనివాస్, పైడాకుల అశోక్, బాదం ప్రవీణ్, మీసాల ప్రకాశ్, నల్గొండ రమేష్, జంగా రాఘవరెడ్డి, భరత్ చంద్రరాడెడ్డి, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లీస్టే తయారవుతుంది. ఇప్పటికే ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల పై దృష్టిపెట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించిన 54 కార్పోషన్ చైర్మన్లను తొలిగించింది. దీంతో ఆశావాహులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ లోనూ వరంగల్ కు నామినేటెడ్ పోస్టుల్లో పెద్దపీట వేస్తారా..? .వరంగల్ జిల్లా వాసులకు ఎంత మందికి పోస్టులు దక్కుతాయే తెలియాలంటే మరికొంత కాలం వేచి ఉండాల్సిందే..!

## జనసేనలోకి కేశినేని చిన్ని

యదార్థవాది, విజయవాడ, 14 డిసెంబర్ : 2014, 2019 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి కేశినేని నాని టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. రెండోసారి గెలిచిన తర్వాత కేశినేని నాని వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. కేశినేని చిన్ని జనసేనలో చేరినున్నారా? టిడిపిలో ఛాన్స్ లేదని భావిస్తున్నారా? అందుకే పక్క చూపులు చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పవన్ తో భేటీ కావడం అనుమానాలు ప్రారంభమయ్యాయి. గత కొంతకాలంగా తెలుగుదేశం పార్టీలో చిన్ని యాక్టివ్ గా ఉండేవారు. ఒకానొక దశలో ఆయన విజయవాడ ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. అటు లోకేష్ తో సైతం సన్నిహితంగా మెలిగే వారు. దీంతో విజయవాడ పార్లమెంటు స్థానం చిన్నిదేనని కామెంట్స్ వినిపించాయి. అటువంటి నాయకుడు పవన్ తో సమావేశం కావడం రకరకాల చర్చకు కారణం అవుతుంది.2014, 2019 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి కేశినేని నాని టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. రెండోసారి గెలిచిన తర్వాత కేశినేని నాని వ్యవహార శైలిలో మార్పు వచ్చింది. స్థానిక టిడిపి నాయకులతో ఆయనకు పొసగడం లేదు. దీంతో ఇక్కడ అభ్యర్థిని మార్చుతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీనిపై ఎంపీ కేశినేని నాని సైతం స్పందించిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో విజయవాడ రాజకీయాలు హీట్ ఎక్కాయి. కేశినేని నాని పార్టీ నుంచి బయటకు వెళతారని టాక్ నడిచింది. లోకేష్ పాదయాత్రకు హాజరుకాని నాని.. చంద్రబాబు కార్యక్రమాలలో మాత్రం పాల్గొనేవారు. చంద్రబాబు అరెస్టు తరువాత విజయవాడ టిడిపిలో రాజకీయాలు గాడిన పడ్డాయి. తిరిగి ఎంపి కేశినేని నాని యాక్టివ్ అయ్యారు.ఇటువంటి తరుణంలో కేశినేని చిన్ని పవన్ కళ్యాణ్ ను కలవడం ఓకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఆయన టిడిపి నేత హోదాలోనే పవన్ ను కలిసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయవాడ రాజకీయాల్లో టిడిపి విషయంలో చిన్నికి ఛాన్స్ లేదు. కేశినేని నాని తిరిగి యాక్టివ్ కావడంతో.. ఆయనకు మూడోసారి ఎంపీ సీటు దక్కడం ఖాయం. దీంతో చిన్ని పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. జనసేనలో చేరితే ఎలా ఉంటుందోనని ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తన మనసులో ఉన్న మాటను పవన్ కళ్యాణ్ కు చెప్పేందుకే చిన్ని కలిశారని టాక్ నడుస్తోంది. ఈ విషయంలో చంద్రబాబు సలహా ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.టిడిపి జనసేన మధ్య పొత్తు కుదిరిన సంగతి తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బరిలోదించాలని రెండు పార్టీలు భావిస్తున్నాయి. ఇంకా సీట్ల సర్దుబాటు కొలిక్కి రాకున్నా.. జనసేనకు లభించే సీట్లలో మాత్రం గెలుపు గుర్రాలకి టిక్కెట్లు ఇవ్వాలని పవన్ భావిస్తున్నారు. 2014లో టిడిపిలోకి రావాలని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ భావించారు. ఆయన పవన్ కు సన్నిహితుడు. దీంతో ఆయన చంద్రబాబుకు సిఫారసు చేసినట్లు తెలుస్తోంది. కానీ చంద్రబాబు మాత్రం వ్యూహాత్మకంగా కామినేని శ్రీనివాస్ ను బిజెపిలో చేర్పించారు. పొత్తులో భాగంగా బిజెపికి కామినేని ఆశిస్తున్న నియోజకవర్గాన్ని విడిచిపెట్టారు. ఎమ్మెల్యేగా గెలిపించుకొని మంత్రిని చేశారు. ఇప్పుడు అదే ఫార్ములా ను కొనసాగించేందుకే చంద్రబాబు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. బలమైన నేతలుగా ఉండి టిడిపిలో చోటు దక్కని వారికి జనసేనలోకి పంపించి టికెట్లు కేటాయిస్తారని టాక్ నడుస్తోంది. అయితే తాను పవన్ ను మర్యాదపూర్వకంగా కలిశానని.. అందులో ఎటువంటి రాజకీయం లేదని చిన్ని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.



యదార్థవాది, సిద్దిపేట / హుస్నాబాద్ 14 డిసెంబర్: కోహెడ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ పనిచేయకపోవడం సిగ్గుచేటని బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం వ్యాఖ్యానించారు సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం వెంకటేశం మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ పని చేయకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పలుమార్లు అధికారులకు తెలిపిన ఫలితం లేకపోయిందని కొత్త ఆధార్ కార్డు చిన్నపిల్లల ఆధార్ కార్డు అలాగే ఆధార్ అనుసంధానంకు కోహెడ లో ఆధార్ సెంటర్ ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యధోరనితో పనిచేయక స్థానికంగా 100 రూపాయల లోపు అయిపోయే ఆధార్ కార్డు చంటి పిల్లలతో ఇతర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు వెచ్చిస్తున్న పరిస్థితి నెలకొందని గత కొన్ని నెల క్రితం కోహెడ లోని పర్మినెంట్ ఆధార్ సెంటర్ ఎక్కడ అని అధికారులను ప్రశ్నించగా జిల్లా మీసేవ అధికారులు హుటా హుటిన వచ్చి నామమాత్రంగా ప్రారంభించారు అది మూడు రోజులు కూడా నడవకపోవడం సిగ్గుచేటని అధికారుల నిర్లక్ష్యం అలసత్వం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై ఆర్థికంగా నష్టపోతున్నారని జిల్లా అధికారులకు మా మండలంపై ఎందు కంత వివక్ష చూపుతున్నాతో అర్థం కావడంలేదని అన్నారు. ఇప్పటికైనా కోహెడలో ఆధార్ సెంటర్ రెగ్యులర్ గా నడిచే విధంగా సంబంధిత అధికారులు చొరవ చూపాలని కోహెడ ఖమ్మం వెంకటేశం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ జగన్ యాదవ్, గుగ్గిళ్ల శ్రీనివాస్ బిజెపి మండల ప్రధానకార్యదర్శులు పిల్లి నర్సయ్య గౌడ్ జాలిగం రమేష్ బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, తదితరులున్నారు.

## భూ తగదాలతో యువకుని దారుణ హత్య

యదార్థవాది, రాజన్న, 14 డిసెంబర్ : భూ తగదాల నేపథ్యంలో ఒక యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. తంగళ్లపల్లి మండలం నరసింహులపల్లి గ్రామంలో భూ తగదాలతో గొడ్డలితో దాడి చేసి దారుణ హత్యచేసారు. చిన్న నాన్న కొడుకు రాకేష్(24) అనే వ్యక్తి పై ధ్యాగ తిరుపతి గొడ్డలితో దాడి చేసాడు. గొడ్డలితో రాకేష్ తలపై బలంగా కొట్టడంతో రాకేష్ కు తీవ్ర గాయం అయింది, రాజేష్ ఘటన స్థలంలో కుప్పకూలి పోయాడు. అతడిని హుటాహుటిన సిరిసిల్ల ప్రధాన ఆసుపత్రి కి తరలించారు. మధ్యలో మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ధ్యాగ తిరుపతి ఘటన స్థలం నుండి పరారైయాడు.

## నేడు మారెళ్ళ గ్రామానికి ఎమ్మెల్యే శ్రీదేవి రాక

యదార్థవాది, తుగ్గలి, 14 డిసెంబర్ : తుగ్గలి మండల పరిధిలోని గల మారెళ్ళ గ్రామానికి నేడు పత్తికొండ శాసన సభ్యురాలు కంగాటి శ్రీదేవి వస్తున్నట్లు మండల కన్వీనర్ జిట్టా నాగేష్, మండల సచివాలయాల కన్వీనర్ హనుమంతు లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారెళ్ళ గ్రామంలో సాయంత్రం మూడు గంటలకు నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం,వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను శుక్రవారం రోజున ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభిస్తారని వారు తెలియజేశారు. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని గల వైఎస్ఆర్సిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వైసిపి కార్యకర్తలు మరియు గ్రామ వాలంటీర్లు హాజరైరు.

## కిడ్నీ వ్యాధులపై అంతర్జాతీయ స్థాయిలో అధ్యయనం

(మొదటి పేజీ తరువాయి భాగం)

రీసెర్చ్ ఆసుపత్రి ఏర్పాటు చేసినందుకు గర్వపడుతున్నని అన్నారు. వైద్యరంగంలో దేశానికి పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఆదర్శంగా నిలుస్తుంది. కిడ్నీ వ్యాధులకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులోకి తెచ్చాం. పలాస పరిధిలో అన్ని పి.హెచ్ సి సెంటర్లో కిడ్నీ వ్యాధికి మందులున్నాయి. ఉద్దనంలో కిడ్నీ వ్యాధులు ప్రబలడానికి కారణాలు ఏంటో తెలుసుకుంటున్నాం. జాతీయ అంతర్జాతీయ సంస్థలతో కలిసి అధ్యయనం చేస్తున్నాం. వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు అహర్నిశలు కృషి. రాష్ట్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఎక్కడున్నా ఆదుకున్నామని అన్ఆరు.

ప్రకాశం జిల్లా మార్కాపురం ప్రజలు ఇటువంటి సమస్యతోనే బాధపడుతున్నారు. మనసు నిండా అభిమానంతో ప్రజల కోసమే పనిచేస్తున్నా. 700 కోట్లు ఖర్చు చేసి ఉదానానికి మంచినీరు తెస్తున్నాం. ప్రజా సంక్షేమంపై మా నిబద్ధత ఏంటో అర్థం చేసుకోండపి అన్నారు. తెలంగాణలో పుట్టనందుకు ఈ దత్తపుత్రుడు బాధపడుతున్నా రట. ఆంధ్ర పాలకులకు చుక్కలు చూపిస్తారని తెలంగాణలో దత్తపుత్రుడు చెబుతున్నాడు. తెలంగాణలో బర్రె లెక్కకు వచ్చిన ఓట్లు కూడా తెలంగాణలో దత్త పుత్రుడికి రాలేదని అన్నారు. దత్త పుత్రుడికి తెలంగాణలో డిపాజిట్లు కూడా రాలేదు. చంద్రబాబు,దత్తపుత్రుడు కలిసి ఉద్దానం ప్రాంతానికి ఏం చేశారు? వీళ్లు అధికారంలో ఉండి చేసిన మంచి లేదు. ప్రతిపక్షంగా ఉంటూ వీళ్ళు ఉత్తరాంధ్రాకి చేయని ద్రోహము లేదు. ఉత్తరాంధ్రలో పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తానన్నా ఏడుస్తున్నారు. ఈ ప్రాంతంలో సీఎంగా నేను నివాసం ఉంటాను అన్న ఏడుస్తున్నారు. వీళ్లంతా నాన్ లోకల్ అయినా వీళ్ళు చెప్పినట్టే ఏపీ ప్రభుత్వం నడవాలటఅని అన్నారు. ఈ నాన్ లోకల్ విషయంలో ఏపీ ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. మన ప్రభుత్వం ఏం చేసినా వీళ్ళకి ఏడుపే. వీళు ళ ఎక్కడో ఉండి ఏపీలో సీఎం ఎక్కడ ఉండాలో నిర్ణయిస్తారట. వీళ్లంతా హైదరాబాదులో ఉంటూ ఏపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. రైతులకు మంచి చేసిన ఏడుస్తున్నారు. అక్కచెల్లెళ్లకు,పొదుపు సంఘాలకు జగన్ తోడుగా ఉంటున్నందుకే వీళ్ళ ఏడుపు. 31 లక్షల మంది పేదలకు ఎల్లపట్టాలు ఇచ్చిన ఏడుపు. పేద పిల్లలకు మంచి విద్యను అందిస్తున్న వీరు తట్టుకోలేక పోతున్నారు. పది శాతం వాగ్దానాలు కూడా చంద్రబాబు అమలు చేయలేదు. లాంటి చంద్రబాబుకు 99% మేనిఫెస్టో అమలు చేసిన నన్ను చూసి ఏడుపు. 2.40 లక్షల కోట్లు పేద ప్రజలు అకౌంట్లో వేసిన వీళ్ళు నాపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు.

కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.అర్బన్ ప్రాంతాలో ప్రతి బుధవారం ఆరోగ్య సురక్ష కింద వైద్యం అందించనున్నారు, ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు మిగిలిన ప్రాంతాల వాళ్లకు కూడా సేవలు అందించాలని నిర్ణయించారు. స్కీనింగ్, మందులు , చికిత్స తదితర అంశాల్లో కిడ్నీ రోగులకు అండగా నిలవనున్నార. డయాలసిస్ రోగులు వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్ అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫ్యామిలీ డాక్టర్ కన్సెప్ట్‌తో ఈ కార్యక్రమాన్ని అనుసంధానం చేయనున్నారు. మార్కాపురంలో కూడా పలాస తరహా వైద్యం అందించాలని ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగా కడుతున్న మెడికల్ కాలేజీల్లో నెఫ్రాలజీ, యూరాలజీ సేవలు అందించాలని ఇప్పటికే అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు.

## యుద్ధం తీవ్రరూపం...

**యదార్థవాది, న్యూఢిల్లీ, 14 డిసెంబర్ :** ఇజ్రాయెల్-పాలస్తీనా మధ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులతో పాలస్తీనా గజగజ వణికిపోతోంది. ఖాన్ యూనిస్ నగరం బాంబులు, కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. ఇప్పటివరకు 7 వేల మందికిపైగా హమాస్ మిలిటెంట్లను హతమార్చింది ఇజ్రాయెల్.! గాజా నగరం శవాలదిబ్బగా మారిపోతోంది. గాజాలో ఇప్పటివరకు 17వేల మందికి పైగా మరణించారు. అదే సమయంలో 46 వేల మందికి పైగా గాయపడ్డారు.. గాజాలో ఆహారం, నీరు, నిత్యావసరాల కొరత తీవ్రంగా ఉంది. మానవతా సాయం అందక గాజా జనాభాలో 90 శాతం మంది ప్రతిరోజు తిండి తినలేకపోతున్నారు.హమాస్‌ను పూర్తిగా నాశనం చేసే వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేశారు. ఈ ప్రకటన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం మరింత ప్రమాదకరంగా దాడులు చేయడం మొదలు పెట్టింది. 23 లక్షల గాజా జనాభాలో దాదాపు 85 శాతం మంది బతుకుజీవుడా అంటూ స్వస్థలాలను వదిలిపోయినా సరే ఇజ్రాయెల్ దాడులు తగ్గించడం లేదు..దాదాపు 834 కోట్ల విలువైన యుద్ధ ట్యాంక్ ఆయుధాలను ఇజ్రాయెల్‌కు అమ్మేందుకు అమెరికా అంగీకరించడం చూస్తుంటే ఇజ్రాయెల్ దూకుడు ఇప్పట్లో ఆగేలా లేదు..గాజాలో పరిస్థితులు మరింత దిగజారుతున్నాయి.

## చలి చంపేస్తోంది

**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** తెలంగాణలో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోతున్నాయి. చలి విపరీతంగా పెరుగుతోంది. పగటిపూట కూడా ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా నమోదవుతున్నాయి. తాజాగా తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. రాగల రెండు, మూడు రోజులు చలి తీవ్రత అధికంగా ఉంటుందని వారు అంచనా వేశారు.ఈ రోజు కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఆగ్నేయ దిశ నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు.

దీని కారణంగా ఈ రోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఎలాంటి వాతావరణ హెచ్చరికలను జారీ చేయలేదు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 29 డిగ్రీలు, 16 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 4 నుంచి 6 కిలో మీటర్ల వేగంతో తూర్పు దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 29.3 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 16.3 డిగ్రీలుగా నమోదైంది. 74 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది.ఉత్తర ఆంధ్రప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, వాయువ్య దిశల్లో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దక్షిణ ఆంధ్రప్రదేశ్, రాయలసీమ ప్రాంతాల్లో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తున్నాయని చెప్పారు.ఈ వాతావరణ పరిస్థితుల వల్ల.. ఏపీలో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. దక్షిణ కోస్తాంధ్రప్రదేశ్ లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమలో ఈ రోజు, రేపు వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు.

## నన్ను దెబ్బ కొట్టాలని కుప్పం ప్రజలను ఇబ్బందులు పెట్టారు

(మొదటి పేజీ తరువాయి భాగం)

చంద్రబాబు నాయుడు అన్నారు. నన్ను ఇబ్బంది పెట్టేందుకు, తెలుగు దేశం పార్టీ నేతలను భయపెట్టేందుకు ప్రజలు, కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టారని...అరెస్టులు చేసి జైలుకు పంపారని చంద్రబాబు అన్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా అదరక బెదరక పార్టీ నేతలు, కార్యకర్తలు నిలబడ్డారని...వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటానని అన్నారు. ప్రశాంతమైన కుప్పంలో వికృత రాజకీయాలతో ప్రజలను కూడా ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు అన్నారు. తన పర్యటనకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలపైనా కేసులు పెట్టి వేధించారని... 35 ఏళ్లుగా కుప్పం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా....ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని చంద్రబాబు అన్నారు. తన అక్రమ అరెస్టు సమయంలో మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కుప్పం నియోజవకర్గం నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన కార్యక్రమాలకు దిగినవారిపైనా తప్పుడు కేసులు పెట్టారని ఈ సందర్భంగా నాయకులు చెప్పారు. అధినేత కోసం ఎన్ని కేసులు, ఇబ్బందులు అయినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, ఓటర్ వెరిఫికేషన్ వంటి పార్టీ కార్యక్రమాల నిర్వహణ అంశాలను నేతలు చంద్రబాబు నాయుడుకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని కుప్పం నేతలు చంద్రబాబుకు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇన్నాళ్లుగా ఎదురుచూసిన బాధితులకు ఉపశమనం దొరికింది. కిడ్నీ బాధితుల కోసం శ్రీకాకుళం జిల్లా పలాసలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అత్యాధునిక హంగులతో కూడిన ఆసుపత్రితో పాటు రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ అందుబాటులోకి రానుంది. వీటి నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది.దశాబ్దాలుగా కిడ్నీవ్యాధుల వెతలు తీర్చేందుకు ఓ బృహత్తర ప్రయత్నం మొదలైంది. ఉద్దానం కిడ్నీ బాధితులకు ఒకపక్క సురక్షితమైన తాగునీటిని అందించడమే కాకుండా అత్యున్నత ప్రమాణాలతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను శ్రీకాకుళం జిల్లా పలాసలో ఏర్పాటు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.పాదయాత్ర సందర్భంగా ఉద్దానం ప్రాంతంలో పర్యటించిన వైఎస్ జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, కిడ్నీ బాధితులకు రూ.10 వేలు ఫించన్‌తో ఆత్యాధునిక ఆసుపత్రి నిర్మిస్తామన్నారు. ఈ ఆసుపత్రి నిర్మాణం, కిడ్నీ వ్యాధుల పరిశోధన కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్), జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్, టెక్నాలజీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఎఖీఎ లతో 2019లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం చేసుకుంది. సరైన వైద్యం అందక, చికిత్సల కోసం దూర దూరాలు ప్రయాణం చేయలేక, ఆర్థిక స్తోమత లేక ఉద్దానం వాసులు పడే నరకయాతనను చూసి చలించిపోయారు డా.వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్‌ను రూ.85 కోట్ల అంచనా వ్యయంతో, సుమారు 3.8 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, నాలుగు అంతస్తుల్లో, 200 పడకల సామర్థ్యంతో నిర్మిం చారు. ఇందులో 98 సాధారణ పడకలు, 102 ఐసీయూ, పే రూమ్స్ పడకలు ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్ లో 10 జనరల్ బెడ్స్‌తో క్యాజువాలిటీ, ఆసుపత్రి స్టోర్, మెడికల్, సెంట్రల్ ల్యాబులు, మెకనైజ్డ్ లాండ్రీ ఉంటాయిఇక, మొదటి అంతస్తులో నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఉంటాయి. రెండో అంతస్తులో 44 బెడ్స్ కలిగి ఉన్న అధునాతన ఐసీయూ, 44 జనరల్ బెడ్స్ తో నెఫ్రాలజీ వార్డ్, 13 బెడ్స్ తో పే రూమ్స్ ఉంటాయి. అలాగే, మూడో అంతస్తులో ఓటీ కాంప్లెక్స్, పోస్ట్ ఆపరేటివ్ ఐసీయూ వార్డు (17 ఐసీయూ బెడ్స్ తో), ప్రి ఆపరేటివ్ వార్డ్ (7 ఐసీయూ బెడ్స్ తో), అ.నా.నా.ఆ, ఐసోలేషన్ యూనిట్ (8 ఐసీయూ బెడ్స్ తో), బ్లడ్ బ్యాంక్ ఉన్నాయి. చివరగా నాలుగో అంతస్తులో 44 జనరల్ బెడ్స్‌తో యురాలజీ వార్డు, 13 బడ్స్‌తో పే రూమ్స్, రీసెర్చ్ ల్యాబ్స్, లెక్చర్ హాల్ ఉంటాయి. రోజూ నాలుగు షిఫ్టుల్లో రోజుకు 120 నుంచి 200 మందికి ఇక్కడ డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.పలాస పరిశోధనా కేంద్రం, ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లు మొదలుకుని సాధారణ సిబ్బంది వరకూ అవసరమైన స్టాఫ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై 3న ఉత్తర్వులు జారీ చేసింది. 47 మంది స్టాఫ్ నర్సులు, 43 మంది సపోర్టింగ్ స్టాఫ్, 41 మంది సూపర్ స్పెషలిస్టులు, స్పెషలిస్టులు, వైద్యాధికారులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించింది.ఉద్దానంలో ఇప్పటివరకు 37% మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నా యి. పదేళ్లకు పైగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారు ఇందులో 21% ఉన్నారు. వీరికి అత్యాధునిక చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు కాపాడగలం అంటున్నారు.

## సంక్రాంతి తర్వాతే క్వాష్ తీర్పు

**యదార్థవాది, విజయవాడ, 14 డిసెంబర్ :** చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇప్పట్లో వచ్చేటట్టు కనిపించడం లేదు. మిగతా కేసుల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పులే దీనిని తెలియజేస్తున్నాయి. అవినీతి కేసుల్లో చంద్రబాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 52 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబుకు.. సుదీర్ఘ విరామం తర్వాత బెయిల్ లభించింది. అయితే తన కేసుల విషయంలో నిబంధనలు పాటించలేదని.. గవర్నర్ అనుమతి తీసుకోలేదని.. అందుకే ఆ కేసులను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. తీర్పు రిజర్వ్ అయింది. కానీ ఇంతవరకు తీర్పు వెల్లడించలేదు.అటు మిగతా కేసుల విచారణను సైతం అత్యున్నత న్యాయస్థానం వాయిదా వేస్తోంది. తాజాగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు జనవరి 17వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన చంద్రబాబు పిటిషన్ పై విచారణ కూడా జనవరి 19కి వాయిదా పడింది. అప్పటికి క్వాష్ పిటిషన్ పై తీర్పు రాకుంటే.. ఈ కేసుల విచారణ వాయిదా పడే అవకాశం ఉంది. అయితే ఈ లెక్కన సంక్రాంతి తర్వాతే అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పై తీర్పు వెల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి.తాజాగా ఫైబర్ నెట్ కేసులు చంద్రబాబు దాఖలు చేసుకున్నా బెయిల్ పిటిషన్ పై విచారణ జరిగింది. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన చంద్రబాబు కోర్టు ఆదేశాలను పాటించడం లేదని ఏసీబీ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చంద్రబాబు తరుపు లాయర్ సిద్ధార్థ లూథ్ర బలమైన వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున వాదించిన అడ్వకేట్ జనరల్ తో పాటు సిఐడి డీజీ పలు నగరాల్లో మీడియా సమావేశాల్లో మాట్లాడి కేసుల వివరాలను, సున్నితమైన అంశాలను బయట పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఏకంగా ఆరోపణలు చేసిన వైనాన్ని ప్రస్తావించారు.దీనిపై న్యాయమూర్తి స్పందించారు. ఆ వివరాలను సుప్రీంకోర్టు ముందు ఉంచాలని.. ప్రత్యేకంగా దరఖాస్తు పెట్టుకోవాలని సూచిస్తూ కేసు విచారణను జనవరి 17 వాయిదా వేశారు.తాను దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై సానుకూల తీర్పు వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. సుదీర్ఘ వాదనలు కొనసాగిన తర్వాత అక్టోబర్ 18న తీర్పును రిజర్వ్ అయ్యింది. అప్పటినుంచి అదిగో ఇదిగో అంటూ కాలం నడిచింది. కానీ తీర్పు వెల్లడించలేదు. మిగతా కేసుల విచారణ సమయంలో.. చంద్రబాబు దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై తీర్పు తర్వాతే విచారణ చేపడతామని అత్యున్నత న్యాయస్థానం చెప్పింది. కానీ ప్రతి విచారణలో ఇదే విషయాన్ని చెప్పుకొస్తోంది. తుది తీర్పు మాత్రం వెల్లడించడం లేదు. తీర్పు కోసం టిడిపి వర్గాలు ఆశగా ఎదురుచూస్తున్నాయి.

## గడ్డం ప్రసాద్ కుమార్‌కి సన్మానం



**యదార్థవాది, హైదరాబాద్, 14 డిసెంబర్ :** ఈ గౌరవప్రద సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఫిలింనగర్ కల్చరల్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ ఆదిశేష గిరి గారు, హానరబుల్ సెక్రటరీ ముళ్ళపూడి మోహన్ గారు, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు గారు, ఎక్స్ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ గారు, మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈఔఅఅ ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ సమక్షంలో పుష్పగుచ్చము ఇచ్చి శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది.

ప్రొడ్యూసర్ మరియు ఈఔఅఅ సెక్రటరీ మోహన్ గారు మాట్లాడుతూ గడ్డం ప్రసాద్ కుమార్ గారు శాసనసభ స్పీకర్ గా ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉంది. మా ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ప్రత్యేకంగా నా తరపున మరియు మా కమిటీ సభ్యులు తరపున కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం అన్నారు.

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ నన్ను ఇలా ఈ సన్మానానికి ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉంది. ఈఔఅఅ చాలా అభివృద్ధి చెందింది. ఇక్కడికి రావడం నా స్నేహితుల్ని కలుసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇలా ఈఔఅఅ ఇంకా మంచి మంచి కార్యక్రమాలు చేయాలని ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను. ఈఔఅఅ కి నా వంతు కావాల్సిన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయని తెలియచేశా. ఇలా నన్ను ఆహ్వానించి సన్మానించినందుకు ఈఔఅఅ కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలుపుకున్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైనందుకుగాను గడ్డం ప్రసాద్ కుమార్ గారికి చేసిన సన్మానం విజయవంతమైనది.

## కలెక్టర్ ను కలిసిన టీజీవో నాయకులు



**యదార్థవాది, జగిత్యాల, 14 డిసెంబర్ :** శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో దిగ్విజయంగా పూర్తి చేసినందున బుధవారం ఐడివోసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషాని మర్యాద పూర్వకంగా కలిశారు. .ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారులు సంఘం తరపున కలిసి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది ఉద్యోగులం దరిది సమిష్టి కృషి వల్ల జరిగిన విజయమని కొనియాడారు.. అలాగే భవిష్యత్తులో జరిగే ఎన్నికలు కూడా మన అందరి సమిష్టి కృషితో విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గంగుల సంతోష్ కుమార్ , ప్రధాన కార్యదర్శి మామిడి రమేష్ ,అసోసియేట్ కందుకూరి రవిబాబు, విజేందర్, విశ్వాస్ , ప్రభు, కిరణ్, హనుమంతరావు, సంగి రాజేశ్వరి, శైలజ రాణి తదితరులు పాల్గొన్నారు..

అయితే, టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించిన నేపథ్యంలో.. కొత్త బోర్డు ఏర్పాటు తర్వాతే పరీక్షలు నిర్వహించాలని, వచ్చే నెలలో జరగాల్సిన పరీక్షలను రీషెడ్యూలు చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు రీషెడ్యూల్ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. తదుపరి ఖాళీ తేదీలు, పరీక్ష కేంద్రాల అందుబాటు తదితర వివరాల మేరకు కమిషన్ త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశముంది.గ్రూప్-2లో 783 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ గతేడాది ఉద్యోగ ప్రకటన జారీ చేసింది. జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16 వరకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. ఈ పోస్టులకు రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. గ్రూప్-2 పోస్టులకు సంబంధించి ఆగస్టు 29, 30 తేదీల్లో పరీక్ష నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ షెడ్యూలు విడుదల చేసింది. అయితే గ్రూప్-1, గ్రూప్-4 పరీక్షలు, గురుకుల నియామక పరీక్షలతో పూర్తిస్థాయిలో సన్నద్ధ మయ్యేందుకు సమయం లేనందున గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని అభ్యర్థులు డిమాండ్ చేశారు. దీంతో పరీక్షలను నవంబరు 2, 3 తేదీలకు రీషెడ్యూలు చేస్తూ కమిషన్ నిర్ణయం తీసుకుంది. గ్రూప్-2 నోటిఫికేషన్ ద్వారా మున్సిపల్ కమిషనర్, ఏసీటీవో, తహసిల్దార్, సబ్-రిజిస్ట్రార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్, మండల పంచాయతీ అధికారి, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ప్రొబేషన్ ఆఫీసర్, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## రిమ్స్ ముందు మెడికోల ధర్నా



**యదార్థవాది, అదిలాబాద్, 14 డిసెంబర్ :** ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ మెడికల్ కళాశాల ఆవరణలో బుధవారం అర్ధరాత్రి ఘర్షణకు కారకులైన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని జిల్లా కలెక్టరేట్ ముందు మెడికల్ విద్యార్థులు నిరసన చేపట్టారు. కళాశాల ఆవరణలో ఇంత పెద్ద ఘర్షణ చోటు చేసుకున్న రిమ్స్ డైరెక్టర్ ఇప్పటివరకు క్లారిటీ ఇవ్వకపో వడాన్ని తప్పుపట్టారు. రిమ్స్ ఆస్పత్రిలోని వార్డుల్లో ఎలుకలు తిరుగుతున్నయని, సరైన వసతులు లేవని తాము రిమ్స్ డైరెక్టర్ ను ప్రశ్నించినందుకు తనపై తిరగబడతారా అని ప్రశ్నించారు. అది దృష్టి లో ఉంచుకుని వారి రిలేటివ్ అయినా అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతి తో కలిసి బయటి వ్యక్తులను తీసుకువచ్చి తమపై రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జై సింగ్ అమ్మానుషంగా దాడి చేయించారని ఆరోపించారు. తమపై దాడి చేసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ క్రాంతిని విధుల నుండి తొలగించాలని, రిమ్స్ డైరెక్టర్ను మార్చాలని మెడికోలు డిమాండ్ చేశారు.

## గంజాయి గ్యాంగ్ అరెస్టు

**యదార్థవాది, రాచకొండ, 14 డిసెంబర్ :** రాజమండ్రి నుంచి ఉత్తర్ ప్రదేశ్ కి గంజాయి తరలిస్తున్న అంతర్జాతీయ ముఠాని ఎస్ఓటి ఎల్బీనగర్ సహాయంతో అరెస్ట్ చేసిన అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు. నిందితుల వద్ద నుంచి కోటి రూపాయలు విలువజేసే 360కేజీల గంజాయి, ఒక కార్ ను పోలీసులు సీజ్ చేసారు. రాజమండ్రి నుండి ఉత్తరప్రదేశ్ కు కారులో గంజాయి తరలిస్తున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని ముగ్గురు నిందితుల్ని అరెస్టు చేసినట్లు రాచకొండ సి పి సుధీర్ బాబు తెలిపారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

**యదార్థవాది, మేడ్చల్, 14 డిసెంబర్ :** మేడ్చల్ జాతీయ రహదారి కొంపల్లి లో రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ - బైక్ ఢీకొనడంతో అయ్యప్పస్వామి మాల దారణ వ్యక్తి మృతి చెందాడు. స్దానికుల సమాచారం తో సంఘటన స్ధలానికి పేట్ బషీరాబాద్ పోలీసులు చేరుకున్నారు, ప్రాధమిక దర్యాప్తు లో మృతుడు ఉషన్ గారి వెంకటేశ్, ఎస్బీఐ బ్యాంకు లో ఔట్ సోర్స్ ఉద్యోగి గా గుర్తించారుర. అతి వేగంగా నిర్లక్ష్యం గా లారీ డ్రైవ్ చేస్తు రోడ్డు ప్రమాదం జరిగింది. పేట్ బషీరాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పదవీ భాద్యతలు స్వీకరించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(మొదటి పేజీ తరువాయి భాగం)

ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, ఆర్ అండ్ బీ కార్యదర్శి శ్రీనివాస రాజు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ కె. అశోక్ రెడ్డి, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, అడిషనల్ డైరెక్టర్ నాగయ్య, జేడీ లు జగన్, శ్రీనివాస్, వెంకట రమణ, డీడీ లు మధు సూధన్, హాష్మి, రాజా రెడ్డి, సీఐఈ రాధా కిషన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు మంత్రిని కలసి శుభాకాంక్షలు తెలిపారు.

### భువనగిరిలో స్పోర్ట్ కాంప్లెక్స్ కు 10 ఎకరాల భూమి

భువనగిరి జిల్లా రాయగిరి లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి పది ఎకరాల భూమిని కేటాయిస్తూ తన మొదటి ఫైయిల్ పై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంతకం చేశారు. రూ. 9 .50 కోట్ల విలువ గల ఈ పదెకరాల స్థలాన్ని మల్టి పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి చేపట్టేందుకు యువజన, క్రీడల శాఖ కు కేటాయించారు.

### 33 జిల్లాల డీపిఆర్ఓ లకు అధునాతన కెమెరాలు

రాష్ట్రంలోని 33 జిల్లాల డీపిఆర్ఓ లకు అధునాతన కెమెరాలు అందచేసే సమాచార, పౌర సంబంధాల శాఖ కు చెందిన ఫైల్ పై మంత్రి పొంగులేటి సంతకం చేశారు. గృహ నిర్మాణ శాఖ కు చెందిన పలు పరిపాలనా సంబంధిత ఫైళ్లపై సంతకం చేశారు.

# ఆమె తీసుకుంది రూ.40 లక్షలు... చేసింది రూ.4 కోట్లు



ఒక వెబ్ సిరీస్ లో నటించి, సోషల్ మీడియాలో అందాల ఫోటో షూట్స్ ను షేర్ చేసినా కూడా పెద్దగా ఈమెకి గుర్తింపు ఉండేది కాదు. త్రిప్తి డిమ్రి... ప్రస్తుతం ఈ పేరు ఏ రేంజ్ లో మారు మ్రోగుతోందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. యానిమల్ సినిమాకు ముందు ఈమె అతి కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఒక వెబ్ సిరీస్ లో నటించి, సోషల్ మీడియాలో అందాల ఫోటో షూట్స్ ను షేర్ చేసినా కూడా పెద్దగా ఈమెకి గుర్తింపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ఆమె రేంజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. యానిమల్ సినిమాలో మెయిన్ హీరోయిన్ గా నటించిన రష్మిక మందన్నా కంటే కూడా ఎక్కువగా ఇప్పుడు చిన్న పాత్రలో నటించిన త్రిప్తి డిమ్రి గురించిన చర్చ జరుగుతోంది. రణబీర్ కపూర్ తో ఆమె చేసిన సన్నివేశాలు.. ముఖ్యంగా వారిద్దరి మధ్య ఉండే ఇంటిమేట్ సన్నివేశాలు సినిమాకు మాస్ లో పిచ్చి క్రేజ్ ను తెచ్చి పెట్టాయి. సినిమా వెయ్యి కోట్ల కలెక్షన్స్ దిశగా దూసుకు పోతుంది అంటే అందులో ఒక కారణం త్రిప్తి డిమ్రి అందం మరియు ఆమె నటన అనడంలో సందేహం లేదు అంటూ జాతీయ మీడియా వర్గాల వారు కూడా కామెంట్స్ చేస్తున్నారు. అంతటి త్రిప్తి యానిమల్ సినిమా కోసం తీసుకున్న పారితోషికం ఎంతో తెలుసా.. అక్షరాల రూ.40 లక్షలు. ఔను... త్రిప్తి డిమ్రి కేవలం రూ.40 లక్షలు మాత్రమే పారితోషికంగా తీసుకుంది. సినిమా విడుదల అయ్యి, నిర్మాతలకు మంచి లాభాలు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు ఆమెకు ఏమైనా పెద్ద మొత్తం ఇచ్చి ఉంటారేమో కానీ... సినిమా కి ఆమె సైన్ చేసినప్పుడు మాత్రం కేవలం రూ.40 లక్షలకే ఓకే చెప్పిందని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. రష్మిక మందన్న ఈ సినిమాకు గాను రూ.4 కోట్లు, బాబీ డియోల్ రూ.4 కోట్లు పారితోషికంగా తీసుకున్నారు. ఇక రణబీర్ కపూర్ రూ.50 కోట్లు మరియు లాభాల్లో వాటాను తీసుకున్నట్లుగా కొన్ని బాలీవుడ్ మీడియా సంస్థలు కథనాలు రాస్తున్నాయి. వీరి పారితోషికం ఏమో కానీ త్రిప్తి డిమ్రి పారితోషికం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యానిమల్ కి రూ.40 లక్షలు పారితోషికం తీసుకున్న త్రిప్తి... ఆ సినిమా తో వచ్చిన క్రేజ్ తో తదుపరి సినిమాకు కోటికి పైగా తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఆమె డిమాండ్ చేయాలే కాని రాబోయే రోజుల్లో రూ.5 కోట్ల వరకు కూడా త్రిప్తి అందుకునే అవకాశాలు ఉన్నాయంటూ కొందరు బాలీవుడ్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# పూజా హెగ్డేకు బెదిరింపులు.. ఇది అసలు మ్యాటర్!



అయితే కొద్దీ సేపటికే ఆ వీడియో ను డిలీట్ చేశారు. అందులో నిజం లేదని పూజా టీమ్ నుంచి క్లారిటీ రావడంతో వెంటనే వీడియో అబద్ధం అని తేలిపోయింది. టాలీవుడ్ బుట్ట బొమ్మ పూజ హెగ్డే కి సంబంధించి ఓ షాకింగ్ న్యూస్ వెలుగులోకి వచ్చింది. పూజా హెగ్డేని చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు ఉదయం నుంచి రకరకాలుగా వార్తలు అయితే వస్తున్నాయి. ఈ విషయాన్ని బాలీవుడ్ కు సంబంధించిన ఓ ఫోటోగ్రాఫర్ తన సోషల్ మీడియా వేదికగా తెలియజేసారు. దుబాయ్ లోని ఒక క్లబ్ లో తీవ్రమైన వాదనల తర్వాత పూజా హెగ్డే కి హత్యా బెదిరింపులు వచ్చినట్లు ఆ ఇన్ స్టాగ్రామ్ హ్యాండిల్ లో ఓ పోస్ట్ చేశారు.

అయితే కొద్దీ సేపటికే ఆ వీడియో ను డిలీట్ చేశారు. అందులో నిజం లేదని పూజా టీమ్ నుంచి క్లారిటీ రావడంతో వెంటనే వీడియో అబద్ధం అని తేలిపోయింది. ఉదయం నుంచి ఈ విషయంలో అనేక రకాల ఫేక్ న్యూస్ లు పూజా ఫ్యాన్స్ ను కంగారు పెట్టాయి. పూజా హెగ్డే ఒక క్లబ్ ప్రారంభోత్సవం కోసం దుబాయ్ కి వెళ్ళిందని, దీంతో బెదిరింపుల అనంతరం ఇండియాకి తిరిగి వచ్చిందని అంటున్నట్లు సోషల్ మీడియాలో కూడా టాక్ గట్టిగానే వచ్చింది. అసలు అక్కడ ఏం జరిగింది? పూజా హెగ్డే కి ఏ విషయంలో బెదిరింపులు వచ్చాయి? ఆమెను చంపేస్తామని బెదిరించింది ఎవరు? అంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో గట్టిగానే అడిగారు. ఇక విషయం పూజా హెగ్డే వరకు వెళ్లడంతో వెంటనే ఆమె టీమ్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. ఎవరు ఈ ఫేక్ న్యూస్ క్రియేట్ చేశారో తెలియదు కానీ, అలాంటి వాదనలు ఏమి జరగలేదు అని ప్రస్తుతం వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని వారు అన్నారు. దీంతో ఫ్యాన్స్ కూడా హ్యాపీగా ఫీల్ అవుతున్నారు. ఇక ఇక పూజా హెగ్డే చివరగా సల్మాన్ ఖాన్ సరసన 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' సినిమాలో కనిపించింది. ఈ ఏడాది రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద పరాజయం అందుకుంది. గత కొంతకాలంగా పూజా హెగ్డే బ్యాక్ టూ బ్యాక్ ఫ్లాప్స్ అందుకోవడంతో ఇండస్ట్రీలో ఆమె క్రేజ్ ఒక్కసారిగా పడిపోయింది. ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్ కి జోడిగా 'దేవా' అనే సినిమాలో నటిస్తోంది పూజా హెగ్డే. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రాబోతున్న ఈ కు రోషన్ ఆండ్రూస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాతో పాటూ హౌస్ ఫుల్ 5 మూవీలోనూ నటిస్తుంది. అక్షయ్ కుమార్, రితీష్ దేశ్‌ముఖ్, జాన్ అబ్రహం, అభిషేక్ బచ్చన్, బాబీ డియోల్, కృతి సనన్, కృతి కర్బందా, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, దిశా పటానీ తదితరులు ప్రధాన పాత్రల్లో కనిపించనున్న ఈ సినిమాని కూడా వచ్చే ఏడాది రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# త్రివిక్రమ్ అప్పుడు మిస్, ఇప్పుడు మహేష్ తో..



అన్ స్టాపబుల్ షో లో పవన్ కళ్యాణ్ హాజరు అయిన సమయంలో కచ్చితంగా త్రివిక్రమ్ హాజరు అవ్వబోతున్నాడు అంటూ వార్తలు వచ్చాయి. నందమూరి బాలకృష్ణ అన్‌స్టాపబుల్ షో లో ఇప్పటికే మహేష్ బాబు పాల్గొన్న విషయం తెల్సిందే. అయితే సంక్రాంతికి రాబోతున్న గుంటూరు కారం సినిమా కోసం మరోసారి బాలయ్య తో చిట్ చాట్ కి అన్ స్టాపబుల్ వేదికగా మహేష్ బాబు తన దర్శకుడు త్రివిక్రమ్ తో రెడీ అవుతున్నాడు అంటూ సమాచారం అందుతోంది. అన్ స్టాపబుల్ షో లో పవన్ కళ్యాణ్ హాజరు అయిన సమయంలో కచ్చితంగా త్రివిక్రమ్ హాజరు అవ్వబోతున్నాడు అంటూ వార్తలు వచ్చాయి. కానీ ఆ సమయంలో త్రివిక్రమ్ కనిపించలేదు. ఆ సమయంలో మిస్ అయిన త్రివిక్రమ్ ఈసారి మహేష్ బాబుతో కలిసి బాలయ్య షో లో సందడి చేయబోతున్నట్లుగా సమాచారం అందుతోంది.

బాలయ్య తో అన్ స్టాపబుల్ షో లో మహేష్ బాబు, త్రివిక్రమ్ తో పాటు హీరోయిన్ శ్రీ లీల కూడా సందడి చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. యానిమల్ సినిమా ని అన్ స్టాపబుల్ షో ద్వారా ప్రమోషన్ చేయడం జరిగింది. ఆ సినిమా ఫలితం ఏంటో మన అందరికి తెల్సిందే. అంతకు ముందు భగవంత్ కేసరి టీమ్ కూడా అన్ స్టాపబుల్ లో సందడి చేసింది. సెంటిమెంట్ ప్రకారం చూస్తే ఈ సీజన్ లో బాలయ్య షో లో ప్రమోషన్ చేసిన సినిమాలకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అందుకే మహేష్ బాబు గుంటూరు కారం టీమ్ కూడా బాలయ్య షో కి హాజరు అవ్వాలని భావిస్తున్నారు. టాక్ షో లో ఒకసారి పాల్గొన్న వారు మళ్లీ మళ్లీ పాల్గొనడం కొత్త ఏం కాదు. కనుక మహేష్ బాబు ను అన్ స్టాపబుల్ కి తీసుకు రావాలని బాలయ్య టీం భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆహా ప్రేక్షకులకు సంక్రాంతికి ముందు కచ్చితంగా ఓ మంచి అన్ స్టాపబుల్ వినోదం ఖాయం.

# బీచ్‌ని మరిగించిన ఒంపుసొంపుల ఖిల్లా



ఇదిగో ఇప్పుడు అదే కేటగిరీకి చెందిన తమిళనటి దివ్యభారతి తాజా బీచ్ ఫెస్టివల్ ట్రీట్ యూత్ ని వేడెక్కిస్తోంది. అందాన్ని కొలవడానికి కొలతలు కీలకం. బికినీ బీచ్ సెలబ్రేషన్స్ లేదా పూల్ సైడ్ ట్రీట్ అయినా.. జిమ్ యోగా సెషన్స్ లో టైట్ ఫిట్ లుక్ కోసం అయినా కొన్ని కొలతలు ప్రమాణాలు అవసరం. అలాంటి కొలతలు ఉన్న భామలు రంగుల ప్రపంచంలో ఏల్తారు. అందం ప్లస్ కొలతలు చాలా మందికి పెద్ద అస్సెట్ అవుతాయి. ఒక్కోసారి అందాన్ని కొలతలు డామినేట్ చేస్తాయి. ఫోటోజెనిక్ రూపం చాలాసార్లు వెబ్ లో పాపులరవుతుంది. ఇదిగో ఇప్పుడు అదే కేటగిరీకి చెందిన తమిళనటి దివ్యభారతి తాజా బీచ్ ఫెస్టివల్ ట్రీట్ యూత్ ని వేడెక్కిస్తోంది. సంగీత దర్శకుడు కం హీరో జీవీ ప్రకాష్ సరసన బ్యాచిలర్ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించిన ఈ బ్యూటీ ఇటీవల సోషల్ మీడియాల్లో వేడెక్కించే ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. బీచ్ పరిసరాల్లో ఒంపుసొంపులను ఆవిష్కరించే ఫోటోలను దివ్య సోషల్ మీడియాల్లో షేర్ చేయగా అవి అంతర్జాలాన్ని షేక్ చేసాయి. సింపుల్ లుక్ లో ఒంపుసొంపుల్ని ఎలివేట్ చేసిన తీరు ఆకర్షిస్తోంది. ఊదా రంగు షర్ట్ ధరించి తీరం వెంబడి షికారు చేస్తున్న ఈ బ్యూటీ షైనీ లుక్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఈ బ్యూటీ బీచ్ ని మరిగించిందంటే అతిశయోక్తి కాదు. దివ్యభారతి వేడెక్కించే అందమైన భంగిమలు కెమెరాలో బంధించిన చిక్కిన వైనాన్ని ప్రశంసించాల్సిందే. దివ్య ప్రస్తుతం కోలీవుడ్ తో పాటు టాలీవుడ్ లోను ఓ వెలుగు వెలగాలని కలలుగంటోంది. అయితే ఇక్కడ దర్శకనిర్మాతల దృష్టి అటువైపు పడుతుందేమో చూడాలి. నేటితరం యువహీరోలతో అవకాశాలు దక్కించుకుంటుందేమో చూడాలి.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.